# కర్నూలు | నంద్యాల వార్త

II జూలై , 2023 మంగళవారం పేజీలు 4


## స్పందన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించండి - కలెక్టర్

**కర్నూలు, జూలై 10, ప్రభాతవార్త :** జగనన్నకు చెబుదాం - స్పందన ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన వినతులను జిల్లా కలెక్టర్ డా.జి.సృజన, జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు మరియు మండలాల నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమం ద్వారా వచ్చిన అర్జీలను నాణ్యతతో పరిష్కరించడంతో పాటు బియాండ్ ఎస్ఎల్ఎ వెళ్లకుండా రీఓపెన్ శాతాన్ని తగ్గించే విధంగా కృషి చేయాలన్నారు. జగనన్న సురక్ష ద్వారా వచ్చిన అర్జీలకు సంబంధించి పెండింగ్ ఉన్న సర్వీసు రిక్వెస్టులు పెండింగ్ ఉండకుండా పూర్తి చేయాలన్నారు. ప్రతి బుధవారం మండల ప్రత్యేక అధికారులు పర్యటనకు వెళ్లినప్పుడు తప్పనిసరిగా వచ్చిన అర్జీలను పరిష్కరించి



నాణ్యతతో పరిష్కరించేలా చూడాలన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా వచ్చిన అర్జీలను సత్వరమే పరిష్కరించి అవసరమైన సర్టిఫికేట్లు వారికి అందజేయాలన్నారు.

## చంద్రబాబును సీఎంగా చూడాలని ప్రజలు ఎదురు చూస్తున్నారు

**: మాజీ మంత్రి భూమా అఖిలప్రియ**


2లో

**చాగలమర్రి, జూలై10, ప్రభాతవార్త:** రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడిని సీఎంగా చూడాలని ప్రజలు ఎదురుచూస్తున్నారని తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి భూమా అఖిలప్రియ పేర్కొన్నారు. సోమవారం మండలంలోని నట్లూరు గ్రామంలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భూమా అఖిలప్రియకు నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆమె ఇంటింటికి వెళ్లి ప్రజలను కలిసి భవిష్యత్తు గ్యారెంటీ మేనిఫెస్టో వివరాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు మిని మహానాడులో ప్రకటించిన మేనిఫెస్టోను అధికారంలోకి వచ్చిన వెంటనే తూచ తప్పకుండా అమలు చేస్తారన్నారు. దీంట్లో ఎవరు సందేహించాల్సిన అవసరంలేదన్నారు. ప్రతి ఆడబిడ్డకు నెలకు నిధి పథకం ద్వారా రూ.1500లు, అలాగే సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు, అదే విధంగా ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉన్నా కూడా అంత మందికి రూ.15వేలు ఇస్తామని, ప్రతి మహిళకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామన్నారు. వైసీపీ ప్రభుత్వంలో మహిళలకు రక్షణలేదన్నారు. ధరలు విపరీతంగా పెరిగిపోయి పేద ప్రజలు ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం పట్టించుకున్న పాపానపోలేదన్నారు. వైసీపీ ప్రభుత్వం కేవలం తెలుగుదేశం పార్టీ..



## బడిసంచి.. నడుము వంచి..!

- విద్యార్థులపై బడిసంచి మోత.. వెన్నముకపై వాత..
- ఏటేటా పెరుగుతున్న సంచి బరువు..
- ఆరోగ్య సమస్యలతో చిన్నారులు సతమతం..
- అమలుకు నోచుకోని నో బ్యాగ్ డే..
- నిపుణుల సూచనలను పట్టించుకోని ప్రభుత్వం..
- బడిసంచి బరువుపై ఆలోచించాలని నిపుణుల సలహాలు..



"స్కూల్ బ్యాగులు మోసుకుపోవడం విద్యార్థులకు నరకప్రాయంగా మారుతోంది.. బ్యాగులు మోయలేక పోతున్నాం..వెనుకవైపు నొప్పి పుడుతోందంటూ పిల్లలు నిత్యం తమ బాధను తల్లి ఎదుట వినిపిస్తున్న చిన్నారుల బ్యాగు మోత కథలు.. నెలలో మొదటి, మూడో శనివారం నో బ్యాగ్ డేగా నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశాలు చేసినా ఆచరణకు మాత్రం నోచుకోవట్లేదు.. బడిసంచి లేకుండా నెలలో రెండు రోజులు కూడా పాఠాలు చెప్పలేని దుస్థితి నెలకుంది.. బడిసంచి బరువు తగ్గించేందుకు చాలా రాష్ట్రాల్లో పాఠశాలల్లోనే విద్యార్థుల పుస్తకాలు దాచుకునే ఏర్పాట్లు చేసినట్లు తెలుస్తోంది.. కానీ మన దగ్గర అంటే ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం ఆ అవకాశం లేకపోవడంతో బ్యాగుల మోత బరువు తప్పట్లేదు..దీంతో చిన్నారుల నడుము వంగి పోయి.. వెన్నపూసపై వాత పడుతున్నట్లు వైద్య నిపుణులు తెలుపుతున్నారు"..

కోసిగి, ప్రభాతవార్త :

బడిసంచి మోత బరువును తగ్గించాలని విద్యా, వైద్య నిపుణులు చేస్తున్న సూచనలను ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోవడం లేదు.. ఏటేటా బడి పిల్లలకు సంచి బరువు పెరగడమే కానీ తగ్గట్లేదు.. తమ జీవితాల్లో వెలుగులు నింపాల్సిన పుస్తకాల్ని చూసి ఇష్టంగా వాటితో మమేకం కావాల్సిన చిన్నారులు బరువు మోయాలంటే భయపడే పరిస్థితులు ఉంటున్నాయి.. తన శరీర బరువులో మూడో వంతు బరువును ప్రతిరోజూ విద్యార్థి మోస్తూ బడికి వెళ్లి రావడం ఆరోగ్య పరంగా ఎన్నోరకాల ఇబ్బందుల్ని తెచ్చి పెడుతోంది.. వెన్నపూసతో పాటు కండరాల సమస్యలను పిల్లలు ఎదుర్కొంటున్నారు..

**సంచి బరువుపై తేల్చిన ఎన్‌సీఆర్‌టి సర్వే:** జాతీయ విద్యా బోధన పరిశోధన శిక్షణ సంస్థ(ఎన్‌సీఆర్‌టి) బడిసంచి బరువుపై సర్వే నిర్వహించింది.. ఇందులో నాలుగు, ఐదు తరగతులు చదివే విద్యార్థుల్ని నిశ్చితంగా పరిశీలించారు.. ఆ తరగతుల విద్యార్థుల శరీర బరువు సాధారణంగా 18 నుంచి 21 కిలోలు ఉంటుంది.. అదే వారు మోసే బడిసంచి బరువు ప్రభుత్వ పాఠశాలల్లోనైతే 10 నుంచి 12 కిలోలు, ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో 14 నుంచి 18 కేజీలుగా బడి సంచి ఉంటుంది.. ఇది గత రెండు మూడేళ్లల్లో 20 నుంచి 30 శాతం పెరిగింది.. ఇక 8 నుంచి 10 తరగతులు విద్యార్థుల శరీర బరువు 45 నుంచి 50 కిలోల వరకు ఉంటే వారు సంపూర్ణ ఆరోగ్యంతులుగా ఉన్నట్లు వైదులు తెలుపుతున్నారు.. అదే తరగతుల పిల్లలు బడులకు వెళ్లేందుకు 20 నుంచి 30 కిలోల బ్యాగును మోయల్సి వస్తుంది.. పాఠ్య పుస్తకాలకు తోడు క్యారేజీ, నీటి సీసాలు, బూట్లు బరువు అదనంగా మోయాల్సి వస్తుంది..

**ప్రైవేట్లో మరింత సంచి మోత:** ప్రభుత్వ బడులతో పోల్చితే ప్రైవేట్ పాఠశాలల్లో బడిసంచి మోత బరువు ఎక్కువగానే ఉంటుంది.. ముఖ్యంగా పిల్లల్ని రకరకాల సిలబస్‌తో పాటు పాఠశాలలు ప్రత్యేకంగా రూపొందించిన సిలబస్, ఐఐటీ, సీబీఎస్ఈ, ఇలా వివిధ రకాల పుస్తకాల్ని మోయాల్సి రావడం విద్యార్థుల్ని కన్నీళ్లు పెట్టిస్తోంది..

• వివరాలు 2లో

## నియామక పత్రాలు ఇచ్చిన జాయింట్ కలెక్టర్ మౌర్య

**: కేజీబీవీల్లో ఉపాధ్యాయ నియామకాలు**

**కర్నూలు, జూలై 10, ప్రభాతవార్త :** కేజీబీవీ ఉపాధ్యాయ నియామకాలకు సంబంధించి 25 రకాల పోస్టులకు సంబంధించి 226 ఖాళీలు భర్తీ చేయుటకు సోమవారం జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యములో కౌన్సిలింగ్ నిర్వహించారు. 25 రకాల సబ్జెక్టులకు, ఒక్కటిగా తీసుకొని, ప్రొజెక్టర్ లో ఖాళీలను అభ్యర్థులకు చూపిస్తూ ఖాళీలను ఎన్నుకోనుటకు అవకాశం కల్పించారు. 226 మంది అభ్యర్థులు వారికి అనువైన ఖాళీలను ఎనుకొన్నారు. ఎంపికయిన అభ్యర్థులకు జాయింట్ కలెక్టర్ నియామక పత్రములు అందించారు. కౌన్సిలింగ్ పద్దతిలో ఐదుగురు అభ్యర్థులు 3 పోస్ట్ లకు మరియు 26 మంది అభ్యర్థులు 2 పోస్ట్ లకు అర్హత పొందగా వారికీ ఇష్టమైన పోస్ట్‌కు వారి దగ్గర నుండి డిక్లరేషన్ తిసుకొని నియామక పత్రమును ఇచ్చారు. అందువలన కొన్ని పోస్ట్‌లకు అభ్యర్థులు తక్కువ అయ్యారు. ఈ కౌన్సిలింగ్ పూర్తి అయిన తరువాత మిగిలిన ఖాళీ పోస్ట్ లను, రాష్ట్ర పథక సంచాలకుల నుంచి ఉత్తర్వులు తిసుకొని వాటిని తరువాతి క్రమములో వున్న మెరిట్ మరియు రోస్టర్ ఆధారంగా నియమించుటకు చర్యలు చేపడతామని సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ డాక్టర్ కె వేణుగోపాల్ తెలియజేశారు.



## తిరుమలనగర్‌లో చోరీ...!

- ఇంటి తాళాలు, బీరువా తాళాలను పగలగొట్టిన దుండగులు.....
- 12 తులాల బంగారం, మూడున్నర కేజీల వెండి, రూ.1.20 లక్షలు నగదు దోచుకెళ్లిన దుండగులు
- ఇంటికి తాళం వేసి శ్రీశైలంకు వెళ్లిన ఇంటి యజమానులు



**ఆదోనిటౌన్, జూలై10, ప్రభాతవార్త ;** పట్టణశివారులోని తిరుమలనగర్‌లో చోరీ జరిగిన సంఘటన సోమవారం వెలుగులోకి వచ్చింది. ఇంటి యజమాని శ్రీకాంత్‌వర్మ త్రీటౌన్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గత శనివారం ఇంటికి తాళం వేసి శ్రీశైలం మల్లికార్జున స్వామివారి దర్శనం కోసం శ్రీశైలానికి వెళ్లినట్లు చెప్పారు. ఆదివారం ఉదయం స్వామివారికి దర్శనం ముగించుకొని బయటకు వచ్చినప్పుడు తమకు ఇంటి తాళం పగలగొట్టి ఇంట్లో రాబరీ జరిగినట్లు చుట్టుపక్కల వారి నుంచి తమకు ఫోన్ వచ్చిందని తెలిపారు. వెంటనే ఆదివారం రాత్రి ఆదోనికి చేరుకున్నామని చెప్పారు. ఇంటి తాళం పగలగొట్టి లోపలికి వెళ్లి చూడగా బీరువాను పగలగొట్టారన్నారు. అంతా చెల్లాచెదారంగా చేశారని, బీరువాలోని 12 తులాల బంగారు ఆభరణాలు, మూడున్నర కేజీల వెండి, రూ.1.20 లక్షల నగదు దోచుకెళ్లారని చెప్పారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించామన్నారు. కేసు నమోదు చేసుకుని విచారణ చేస్తున్నట్లు త్రీటౌన్ పోలీసులు తెలిపారు.



## తులసిరెడ్డి అడుగుజాడల్లో నడుస్తాం

- తులసిరెడ్డి కార్యాలయం వద్ద జనసందోహం
- పార్టీలకతీతంగా అండగా ఉంటామంటున్న మద్దతుదారులు


2లో

**నంద్యాల, జూలై 10, ప్రభాతవార్త:** తలసిరెడ్డి తెలుగుదేశం పార్టీలోకి ఈనెల 12న చేరుతుండడంతో నంద్యాల రాజకీయాలు వేడెక్కాయి. ఆయనకు నంద్యాల నియోజకవర్గంతో పాటు పార్లమెంటు పరిధిలో ఉన్న అన్నినియోజకవర్గాల్లో తులసిరెడ్డికి అభిమానులు పార్టీలకతీతంగా ఉండడమే ఇందుకు కారణం. కేవలం ఆయన పార్టీలోకి చేరేందుకు నంద్యాల నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు, అభిమానులకు మాత్రమే ఆహ్వానం పలికారు. అయినప్పటికి తులసిరెడ్డి అభిమానులు మాత్రం నంద్యాల నియోజవర్గంతో పాటు పక్కన నియోజకవర్గాల్లో కూడ తమ సొంత వాహనాల్లో తరలివచ్చేందుకు సిద్ధమయ్యారు.

## ప్రజా శ్రేయస్సే ముఖ్యమంత్రి జగన్ ధ్యేయం

**- మహిళల అభివృద్ధికి పెద్దపీట వేసిన సిఎం జగన్ : మంత్రి గుమ్మనూరు జయరాం**

**ఆలూరు, జూన్ 10, ప్రభాతవార్త** ప్రజా శ్రేయస్సే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం అన్నారు. సోమవారం ఆలూరు నియోజకవర్గలోని చిప్పగిరి గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి మంత్రి గుమ్మనూరు జయరాం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆలూరు మార్కెట్‌యార్డు చైర్మన్ గుమ్మనూరు నారాయణ ఆధ్వర్యంలో మంత్రి గుమ్మనూరు జయరాంకు పూలమాల, బాణాసంచా పేలుస్తూ ఘనంగా స్వాగతం చెబుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సర్కిల్ నుండి గ్రామ సచివాలయం వరకు భారీ ర్యాలీతో నాయకులు, ప్రజలు స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి జయరాం మాట్లాడుతూ గ్రామ సచివాలయాల ద్వారా ప్రజల ఇంటిదగ్గరకే అనేక సేవలు అందిస్తున్నామన్నారు. గతంలో సేవలు పొందాలంటే వ్యయప్రయాసాలతో మండల కేంద్రానికి వెళ్లి గంటల కొద్ది సమయాన్ని వెచ్చించాల్సి ఉండేదన్నారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మహాత్మగాంధీజీ కలలుగన్న గ్రామస్వరాజ్యాన్ని గ్రామ సచివాలయాల ద్వారా సాకారం చేశారన్నారు. విద్యార్థులకు అమ్మఒడి, విద్యాకానుక, వసతి దీవెన, అవ్వ, తాతలకు వైఎస్సార్ పెన్షన్ కానుక, రైతన్నలకు రైతుభరోసా, పంటల భీమా, వైఎస్సార్ జలసిరి ఇలా ఎన్నో బృహత్తరమైన అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. అనేక రంగాల్లో మహిళలకు ప్రాధాన్యత ఇస్తూ సిఎం జగన్ పెద్దపీట వేశారన్నారు. అనంతరం గడప గడపకు కార్యక్రమంలో భాగంగా మ్తురరి జయారం గ్రామంలో ప్రతి ఇంటిని సందర్శించి గత నాలుగేళ్లలో ప్రభుత్వం చేసిన మేలును వివరించి వారి సమస్యలను విని క్షేత్రస్థాయిలో



సచివాలయ సిబ్బంది ద్వారా సమస్యను తీర్చేవిధంగా చర్యలు చేపట్టారు. గ్రామంలో కొందరు మౌలిక వసతులు గురించి మంత్రి దృష్టికి తీసుకురాగా మంత్రి సానుకూలంగా స్పందించి గ్రామానికి మౌలిక సదుపాయాల కొరకు రూ.20లక్షలు మంజూరు చేశారు. గడప గడప కార్యక్రమం చిప్పగిరి జనసంద్రంతో సభాప్రాంగణం కిటకిటలాడింది. ఈ కార్యక్రమంలో మంత్రి సోదరులు గుమ్మనూరు శ్రీనివాసులు, గుమ్మనూరు నారాయణస్వామి, ఎంపిపి జూటూరు హేమలత, ఎంపిపి భర్త మారయ్య, తహాశీల్దార్ లక్ష్మినారాయణ, ఎంపిడిఓ కొండయ్య, సర్పంచ్ గోవిందరాజులు, ఎంపిటిసి ధర్మేంద్ర, సొసైటీ చైర్మన్ మల్లికార్జున, మండల కన్వీనర్ రంగస్వామి, సచివాలయ స్థలదాత పరుశురాములు, సచివాలయ కన్వీనర్ సతీష్, చంద్రయ్య, రాజన్న, శ్రీదర్, సూర్య తదితరులున్నారు.

## సర్కార్ బడిలో దోచుకో.. స్వంత ఖజానాలో దాచుకో..!

**- నాడు-నేడులో ఇంత అవినీతి జరుగుతున్నా కదలని యంత్రాంగం..**



రాష్ట్ర ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు వెచ్చించి ప్రభుత్వ బడుల్లో నాడు-నేడు కార్యక్రమాలని చేపట్టింది. అయితే అధికారుల నిర్లక్ష్యం వల్ల నాణ్యతలేకుండ,నాసిరకంగా పనులు జరుగుతున్నాయి. ఆదోని మండలంలో మెర్జుతో కలిపి పాఠశాలల్లో నాడు-నేడు పనులకు ప్రభుత్వం కోట్లు కేటాయించింది. ఇసుక, సిమెంటు, టైల్స్,పెయింట్,ఫర్నిచర్ ఇలాంటి వాటిని ప్రభుత్వమే సరఫరా చేస్తుంది. మిగతా ఇటుకలు, స్టీలు, ఎలక్ట్రికల్ సామాను, బండలు,తాగునీటి బోర్లు, పైపులు, చిన్న నిర్మాణ పనులు, టాయిలెట్లు తదితర సామాగ్రిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఇంజనీరింగ్ సెక్రటరీలు, కమిటీ మెంబర్లు, సభ్యులు కలిసి పీఆర్‌జేఈ సూచించిన ధరలకు కొనుగోలు చేయవలసి ఉంది. అయితే ...

**ఆదోని, జూన్ 10, ప్రభాతవార్త** ప్రభుత్వం నిర్మాణానికి తెలిపిన నాణ్యమైన వస్తువులను కొనుగోలు చేయకుండ పేరెంట్స్ కమిటీ చైర్మన్ లేకుండ సభ్యుల అనుమతి తీర్మాణాలు తీసుకోకుండ కమీషన్‌లకు ఆశపడి నాసిరకమైన వస్తువులను కొనుగోలు చేస్తూ సర్కార్ బడిలో దోచుకుని.. స్వంత ఖజానాలో దాచుకుంటున్నారని నియోజకవర్గంలోని కొన్ని బడులలో కోడై కూస్తుంది. ఇంజనీరింగ్ అధికారులు, హెచ్‌ఎంలు కమిటీ సభ్యుల ఇళ్ల దగ్గరికే వెళ్లి సంతకాలు చేయించుకుని వారికి తెలియకుండ బ్యాంకులలో డబ్బులు డ్రా చేసి కొసరు ఖర్చు చేసి అసలు మింగేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ పనులన్నింటినీ ( ప్రభుత్వం మీ బడులను మీరే కట్టుకోండంటూ) అధికారులతో కలిసి కమిటీ చైర్మన్, సభ్యులు చేయవలసి ఉంది. అయితే హెచ్‌ఎంలు, ఇంజనీరింగ్ సెక్రటరీ అధికారులు మాత్రం వీళ్లను పక్కన పెట్టి ఇటుకలు, స్టీలు వగైరా నిర్మాణ సామాగ్రిలాంటివి కొన్ని చోట్ల వ్యాపారులతో బిల్లులు ఎక్కువ ధరలు వేయించి లేదా తక్కువ మోతాదు కొనుగోలు చేసి ఎక్కువ లెక్కలు చూపుతున్నారు. మండలంలో ఈ మధ్యకాలంలో ఓ అధికారి (ఉద్యోగి) చరవాణిలో నిర్మాణానికి సంబంధించి నాసిరకమైన సామాగ్రి కావాలని వ్యాపారస్తులతో మాట్లాడడం ఒకేసారి రూ.1లక్ష సరుకు వినియోగిస్తే నాకు 30వ వంతు కమీషన్ కావాలని తెలపడం సొంత శాఖలోనే ఆ ఆడియోలు విన్న వారు హవ్వా అనుకున్నారు. లోలోపల నాడు-నేడు నిధుల్లో కాకిలెక్కలు చూపే వారు ఇంకెందరున్నారో అని ముక్కున వేలేసుకునే పరిస్థితి వచ్చింది. పర్సెంటేజీల విషయంలో అధికారులే కాక, నాయకుల మధ్య తారాస్థాయిలో చేతివాటాలు జరుగుతుందనడంలో సందేహమేలేదు. ఇప్పటికే మండలంలో 40శాతం పనులు పూర్తి చేశారు. నాడు-నేడు పనులలో ఇంత అవినీతి జరుగుతున్నా పర్యవేక్షించాల్సిన అధికారులు, నాయకులు ఈ విషయాన్ని పక్కనపెట్టి గుడ్డు ఉడికిందా..రాగి జావా తాగారా.. రోజుకో మెనూ..అంటూ ప్రేక్షక పాత్ర పోషించడంలో అంతర్యమేమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి పనుల్లో నాణ్యత ప్రమాణాలను పరిశీలించి చర్యలు తీసుకోవాలని రాజకీయ విశ్లేషకులు, ప్రజాసంఘాలు, విద్యార్థి సంఘాలు కోరుతున్నారు.

**ఎంఈఓ వివరణ :** నాడు-నేడు అవకతవకలపై ఎంఈఓ శివరాములును చరవాణి ద్వారా వివరణ కోరగా నేను కొంచెం బిజీగా ఉన్నాను మరలా మాట్లాడుతానని దాటవేశారు.

**నాడు-నేడు పనులపై ప్రభుత్వం స్పందించాలి : సూరం భాస్కర్‌రెడ్డి, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్, తెదేపా సీనియర్ నాయకులు**



నాడు-నేడు పనుల్లో అవినీతి తాండవం చేస్తుంది. పర్యవేక్షించాల్సిన అధికారులు, నాయకులే అవినీతికి పాల్పడుతూ నిర్మాణాలు నాసిరకంగా జరిపిస్తున్నారు. కోట్ల రూపాయల ప్రజాధనంతో వైకాపా ప్రభుత్వం నాడు-నేడు పనుల నిర్మాణం చేస్తూ అవినీతికి పాల్పడుతంది. జిల్లా అధికార గణం స్పందించి నాడు-నేడు పనులు నాణ్యత ప్రమాణాలతో నిర్మిస్తున్నారా..లేదా తెలుసుకుని అవినీతికి పాల్పడిన అధికారులపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలి.

## పోలీస్ స్పందనకు.. అపూర్వ స్పందన

**- 125 ఫిర్యాదులు ఎస్పీ స్వీకరణ**

**నంద్యాల క్రైం, జూలై 10, ప్రభాతవార్త:** పోలీస్ స్పందనకు అపూర్వ స్పందన లభిస్తుంది. జిల్లాలోని నలుమూలల నుండి జిల్లా కేంద్రమైన పోలీస్ కార్యాలయంలో ఫిర్యాదులు అందిస్తున్నారు. ఫిర్యాదులను జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కార మార్గాన్ని చూపుతున్నారు. సోమవారం జరిగిన పోలీస్ స్పందనకు 125 ఫిర్యాదులు స్వీకరించామని జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆయనతో పాటు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ వెంకటరాముడు, ఎస్‌బి డిఎస్పీ జెవి సంతోష్, ఎస్‌బి సిఐ దస్తగిరి బాబులు పాల్గొన్నారు. చట్టపరిధిలోని ఫిర్యాదులు విచారణ చేసి న్యాయం చేస్తామని ఫిర్యాదుదారులకు చెప్పారు. ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యం వహించవద్దని మరోసారి ఫిర్యాదులు పునరావృతం కాకుండా ఎస్పీ అదేశించారు. ఫిర్యాదులు తీసుకున్న అధికారులు ఎప్పటికప్పుడు జిల్లా కేంద్ర కార్యాలయానికి సమాచారం అందించాలని సూచించారు. ప్రతిసోమవారం జరిగే స్పందన కార్యక్రమం అయా సబ్‌డివిజన్ పోలీస్ అధికారి కార్యాలయంలో స్పందన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్పందన వచ్చిన ఫిర్యాదుదారులకు ఓంకార దేవస్థానం వారు భోజనాలు ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో ఎస్ఐలు, సిఐలు సిబ్బంది పాల్గొన్నారు.



# స్పందనతోనే న్యాయం సాధ్యం : జిల్లా ఎస్పీ

**కర్నూలు న్యూసిటీ, జూలై 10, ప్రభాతవార్త:** జిల్లాలో స్పందనలో వచ్చే సమస్యలను, ఫిర్యాదులకు న్యాయం సాధ్యమని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. స ్పందన కార్యక్రమం ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై త్వరితగతిన స్పందించి పరిష్కరించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యలను స్వీకరించి ఫిర్యాదుదారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రెవిన్యూ డిపార్ట్మెంట్లో కంప్యూటర్ ఆపరేటర్ ఉద్యోగం ఇప్పిస్తామని ఒక డబ్బులు తీసుకొని మోసం చేశారని ఎమ్మిగనూరుకు చెందిన ప్రభావతిరెడ్డి ఫిర్యాదు చేశారు. మాకుమారునికి డిజిటల్ అసిస్టెంటు ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి డబ్బులు తీసుకొని ఇద్దరు వ్యక్తులు మోసం చేశారని ఆలూరుకు చెందిన నర్సిరెడ్డి ఫిర్యాదు చేశారు. శ్రీరామ్ ఫైనాన్స్లో ఒక వ్యక్తి ష్యూరిటి



ఇపి ఎంచుకొని డబ్బులు తీసుకొని కంతులు కట్టకుండా మోసం చేసి బొంబాయికి వెళ్లి పోయారని కౌతాళంకు చెందిన పాఠశాల అధ్యాపకుడు భీమన్న ఫిర్యాదు చేశారు. ఫిర్యాదుదారుల్లో మరో వ్యక్తి నాకు పెళ్లి కానుకగా మా అన్న ఇచ్చిన పొలాన్ని ఇవ్వాలని అన్న కుమారులు ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఓర్వకల్లు మండలం నన్నూరు గ్రామానికి చెందిన లింగమ్మ ఫిర్యాదు చేశారు. స్పందన కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్టప్రకారం విచారణ చేసి బాధితులకు న్యాయం చేస్తామని సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈసందర భ్ంగా జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ హామి ఇచా ్చరు. ఈకార్యక్రమంలో డిఎస్పీ యుగంధర్ బాబు, లీగల్ అడ్వయిజర్ మల్లిఖార్జునరావు, సిఐలు పాల్గొన్నారు.

## బడిసంచి.. నడుము వంచి..

**(మొదటి పేజీ తరువాయి ) :** ది నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ సెంటర్ (ఎన్సీఈఆర్టీ) బడి సంచి మోత బరువు తగ్గింపునకు స్పష్టమైన ఆదేశాలను అన్ని రాష్ట్రాలకు చేరవేసింది.. దీని ప్రకారం ఒకటి, రెండు తరగతులకు కేవలం రెండు పుస్తకాలు అంటే లాంగ్వేజ్తో పాటు గణితం, మూడు నుంచి ఐదు తరగతి విద్యార్థులకు కేవలం మూడు పుస్తకాలు లాంగ్వేజ్, గణితంతో పాటు ఎన్విరాన్మెంట్ పుస్తకాలే ఉండాలి.. ది సెంట్రల్ బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సీబీఎస్ఈ) కూడా బడిపిల్లలపై ఒత్తిడి తగ్గించేందుకు సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచిస్తోంది.. అయితే ప్రస్తుతం మన బడులలో చూస్తే ఒకటి, రెండు తరగతులకే ఎనిమిది పుస్తకాలు ఉంటున్నాయి.. తరగతి పెరిగే కొద్దీ పాఠ్యపుస్తకాలతో పాటు నోట్ పుస్తకాలు చేరుతున్నాయి.. 9వ తరగతికి ఏకంగా 12 టైటిళ్లు ఉంటున్నాయి.. పదో తరగతికి ఆ సంఖ్య మరింత పెరుగుతూ వస్తోంది.. జగనన్న విద్యా కానుక కిట్ల(జేవీకే)తో మోత బరువు గతం కంటే పెరిగింది.. పిల్లలకు ఎంతో ప్రయోజనం కలిగించే పుస్తకాల్ని ఉచితంగా అందజేస్తున్నా వాటి బరువే మోసేలా ఉందా అనే ఆలోచన చేయాల్సిన అవసరం ఉంది.. మోత బరువు లేని చదువులు లేకుండా చేసేందుకు ప్రవేశపెట్టిన ఆనంద లహరి(ఆల) విద్య నాలుగేళ్ల క్రితమే అటకెక్కింది.. బడిసంచుల మోతను తగ్గించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుని పిల్లల ఆరోగ్యాన్ని కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉంది..

## తులసిరెడ్డి అడుగుజాడల్లో నడుస్తాం

**(మొదటి పేజీ తరువాయి ) :** ఈక్రమంలో సుమారు 300కు పైగా వాహనాలు లోకేష్ చేపడుతున్న యువగళం పాదయాత్ర నెల్లూరు వైపు కదులనున్నాయి. దీంతో తెలుగుదేశం పార్టీలో తులసిరెడ్డి రాకతో నూతనోత్సాహం కనిపిస్తోంది.. సీనియర్ న్యాయవాదిగా తులసిరెడ్డి ఎంతోమందికి న్యాయసేవలు అందించడంతోపాటు ఆయనకు పార్టీలకతీతంగా ప్రజల్లో మద్దతు ఉందని ఆయన సన్నిహితులు చెబుతున్నారు. దీంతో తులసిరెడ్డికి ఎటువంటి సందర్భంలోనైనా ఏరాజకీయపార్టీలో చేరినా ఆయనకు తమసంపూర్ణ మద్దతు తెలుపుతామంటున్నారు. మాజీమంత్రి శిల్పా మోహన్రెడ్డి రాజకీయ ఆరంగేటం చేసినప్పటి నుంచి రెండు దశాబ్దాలుగా ఆయనకు మద్దతుగా తులసిరెడ్డి ఉన్నసంగతి తెలిసిందే. 2019 ఎన్నికల్లో వైసీపీ అధికారంలోకి రావడంతో పాటు ఆయన తనయుడు శిల్పా రవిచంద్రకిశోర్రెడ్డి నంద్యాల నియోజకవర్గంలో భారీ మెజార్టీతో గెలిచిన సంగతి తెలిసిందే. అయితే శిల్పా కుటుంబం గెలుపులో అనిర్వచనీయమైన పాత్ర తులసిరెడ్డి పోషించినప్పటికీ ఆయనకు శిల్పా కుటుంబం సరైన ప్రాధాన్యత ఇవ్వకపోవడంతో తులసిరెడ్డితోపాటు ఆయన అభిమానులు నిరాశచెందారు. దీంతో రెండు సంవత్సరాల నుంచి తులసిరెడ్డి వైసీపీకి దూరంగా ఉంటున్నారు. ఈక్రమంలో నంద్యాల నియోజకవర్గంలోని 7 నియోజకవర్గాలకు చెందిన తెలుదేశం పార్టీ ఇంచార్జ్ల మద్దతు తీసుకుని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సమక్షంలో పార్టీలో చేరేందుకు ఏర్పాటు చేసుకున్నారు.

## చంద్రబాబును సీఎంగా చూడాలని ప్రజలు ఎదురు చూస్తున్నారు

**(మొదటి పేజీ తరువాయి ) :** నాయకులు పై కక్షపూరితంగా వ్యవహరిస్తుందన్నారు.తాము అధికారంలోకి వచ్చిన వెంటనే ఇప్పుడు ప్రకటించిన మేనిఫెస్టోతోపాటు మరిన్ని పథకాలు ప్రజలకు అందిస్తామన్నారు.ఆళ్లగడ్డ నియోజకవర్గ అభివృద్ధికి తాము ఎల్లవేళలా పాటుపడతామని గతంలో కూడా భూమా నాగిరెడ్డి,శోభానాగిరెడ్డిలు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని ఆళ్లగడ్డ అభివృద్ధి చెందాలంటే ఒక్క భూమా కుటుంబానికే సాధ్యమని తెలిపారు.ఇప్పుడున్న పాలకులు అభివృద్ధిని మరిచి సమస్యలు పరిష్కరించాలని ప్రజలను కోరుతున్న ప్రజలకు సమస్యలు పరిష్కరించకపోగా తమ జేబులు నింపేత చాలని చూస్తున్నారన్నారు.మద్దూరు గ్రామంలో సర్పంచ్ లక్ష్మి ఓబులమ్మను ఆమె పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భాగ్యలక్ష్మి,పెండం నరసింహారెడ్డి,జిల్లా బీసీసెల్ స్టోర్ పర్సన్ తల్ల నాగరాజు,రాష్ట్ర టీఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి గుత్తి నరసింహులు,కొలిమి ఉసేన్వలి,కొలిమి షఫీ,టీడీపీ నాయకులు వెంకటేశ్వరరెడ్డి, సుబ్రహ్మణ్యం,ఎంఐ,ఓబన్న,వెంకటసుబ్బయ్య,వీరయ్య,జమాల్,ఇమామ్ వలి,ఓబన్న, రఫీ,చాంద్బాషా,బాబయ్య,కృష్ణారెడ్డి,సంజీవరెడ్డి,రమణారెడ్డి,శేఖర్రెడ్డి,శ్రీనివాసరెడ్డి,బుల్లె మౌలాలి,అనిల్,గఫార్,బషీర్,అజీమ్ తదితరులు ఉన్నారు.

## గళం విప్పిన అంగన్వాడీలు..

**36 గంటలు ధర్నా కార్యక్రమం - ప్రభుత్వంపై పోరుబాటే శరణ్యం**

**నంద్యాల, జూలై 10, ప్రభాతవార్త:** నిరంతరం గ్రామాల్లో పట్టణాల్లో పేద ప్రజలకు చిన్న పిల్లలకు, బాలింతలకు, గర్భవతులకు ఎన్నో రకాలుగా సేవలు చేస్తు నిరంతరం అందరికి అందుబాటులో ఉంటూ రాత్రి పగలు సేవలు అందిస్తున్న అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు శ్రమకు దగ్గ వేతనం లేదని 36 గంటల ధర్నా కార్యక్రమాన్ని నంద్యాల జిల్లా కలెక్టరేట్ ఎదురుగా సోమవారం చేపట్టారు. అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్ల అధ్వర్యంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నాగారాజు, అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షులు యేసు రత్నం, జిల్లా నాయకులు తోటమద్దులు, మహమ్మద్ గౌస్ భాస్కర్రెడ్డి, లక్ష్మణ్, బాలవెంకట్, వెంకటలింగం, శివారం, రత్నమయ్య, భాస్కర్ల అధ్వర్యంలో సుమారు 2500 మంది అంగన్వాడీ వర్కర్లు, ఆయాలు సోమ, మంగళవారం ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులుగా మార్చాలని చాలి చాలని జీతాలతో పనిచేస్తున్నామని, వెట్టిచాకిరి చేయించుకుంటూ మాతో ముమ్ములను విస్మరించిన ప్రభుత్వానికి తగిన సమయంలో బుద్ధిచెబుతామని హెచ్చరించారు. రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన ఈ 36 గంటల ధర్నాకు కారణం ప్రభుత్వమే కారణమని ముమ్ములను రోడ్డు ఎక్కించడానికి ప్రభుత్వ నిర్లక్ష్యమేనని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా మేల్కొని మా సమస్యలను పరిష్కరించాలని లేనిచో ఉద్యమమే శరణ్యమని అంగన్వాడీలు తలుచుకుంటే ప్రభుత్వాలు మార్చేవేయగల సత్తా వుందని పేర్కొన్నారు. సమావేశంలో వేలాది మంది అంగన్వాడీ కార్యకర్తలు జిల్లా నలుమూలల నుంచి హాజరయ్యారు.

## ప్రపంచానికి కృష్ణుడే జగద్గురువు

**పాణ్యం, జూలై 10, ప్రభాతవార్త:** ప్రపంచంలో మొట్ట మొదటి సారి భగవద్గీత బోధించిన కృష్ణుడే ఆది గురువు అని త్రైత సిద్ధాంత ప్రచారకులు రామచంద్రుడు అన్నారు. సోమవారం మండలంలోని తమ్మరాజుపల్లె, కందికాయపల్లె గ్రామాల్లో భగవద్గీత ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దాదాపు 5 వేల సంవత ్సరాల క్రితం కృష్ణుడు అధారాలు లభించాయన్నారు. ఆయన బోధించిన సిద్ధాంతాలే ప్రపంచం పాటిస్తుందన్నారు. కలియుగాంత వరకు ఆయన బోధనలే ప్రజలకు రక్షణగా ఉంటుందన్నారు. కృష ్ణుడు చూపించిన మార్గంలో మనుష్యులు పాటిస్తే సుఖసంతోషాలతో జీవిస్తారన్నారు. ఈకార్యక్రమంలో త్రైత సిద్ధాంత కమిటీ నాయకులు పుల్లారెడ్డి, సంజీవ, నాగమద్దిలేటి, కుమారాచారి, లక్ష్మీనారాయణ, లక్ష్మీనారాయణమ్మ, సుజాత, హైమావతి, రవణమ్మ, నాగలక్ష్మమ్మ, పార్వతమ్మ తదితరులు ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రైవేట్ వాహనం తగిలి విద్యార్థికి గాయాలు

**నంద్యాల క్రైం, జూలై 10, ప్రభాతవార్త:** ప్రైవేట్ వాహనం తగిలి ఆర్జీఎం కళాశాలలో బిటెక్ సెకెండ్ ఇయర్ చదువుతున్న కిశోర్ను సోమవారం ఓ ప్రైవేట్ వాహనం తగిలి తీవ్రగాయాలు అయ్యాయి. కిశోర్ది నంద్యాల మండలం కొత్తపల్లి గ్రామం. బైకుపై ఆర్జీఎం కళాశాలకు వెళ్తుండగా టోల్గేట్ సమీపానికి చేరుకోగా పట్టణానికి చెందిన ఓ ప్రైవేట్ వాహనం ఢీకొనడంతో తీవ్రగాయాలు అయ్యాయి. పరిస్థితి తెలుసుకున ్న చోధకులు 108కు సమాచారం అందించారు. హుటాహుటిన చికిత్స నిమిత్తం నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉందని డాక్టర్లు నిర్ధారించారు. ట్రాఫిక్ పోలీసులు కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేపట్టారు.

## గర్భవతులకు వైద్యపరీక్షలు

**బండిఆత్మకూరు, జూలై 10, ప్రభాతవార్త:** బండిఆత్మకూరు మండలంలోని ప్రాథమిక ఆరోగ్యకే ంద్రం నందు ప్రధానమంత్రి సురక్షితమాతృత్వ పథకంలో భాగంగా వైద్యాధికారి డా.బావన అధ్వర్యంలో గర్భవతులకు ఉచితంగా వైద్యపరీక్షలు నిర ్వహించారు. ఈకార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్యకేంద్రం నందు 50 మందికి గర్భవతులకు రక్తపరీక్షలు, బిపి, షుగర్, హెచ్ఐవి, హెచ్బి టెస్టు, బరువు టెస్టులు చేశామనా ్నరు. ఈసంరద్భంగా డా.బావన మాట్లాడుతూ ప్రతినెల 9వ తేది గర్భవతులకు ప్రభుత్వాసుపత్రిలో వైద్యపరీక్షలు నిర్వహిస్తామని ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ పథకం ద్వారా మహిళలు గర్భం దాల్చిన నాటి నుంచి అన్ని రకాల సేవలు ఉచితంగా ప్రభుత్వ ఆసుపత్రిలో అందిస్తామని పేర్కొన్నారు. ఏవరైనా గర్భవతులు ఉంటే దగ్గరలో ఉన్న ప్రభుత్వాసుపత్రిలో పేరునమోదు చేసుకోవాలని తెలిపారు. దీని కోసం అశా

## విద్యుత్ షాక్తో వ్యక్తి మృతి

**హాలహర్వి,జూలై 10,ప్రభాతవార్త :** విద్యుత్ షాక్కు గురై వ్యక్తి మృతిచెందిన సంఘటన మండల పరిధిలోని నిట్రవట్టి గ్రామంలో చోటుచేసుకుంది. మృతుడు తల్లిదండ్రులు మల్లిరెడ్డి,బసమ్మలు తెలిపిన వివరాల మేరకు నిట్రవట్టి గ్రామంలో సోమవారం ఉదయం బసవరాజుగౌడ్(35)అనే వ్యక్తి తన పత్తిపంట పొలానికి నీరు కట్టేందుకు వెళ్లాడు. పొలంలోకి వెళ్లి విద్యుత్ మోటర్ను తాకగా వెంటనే బసవరాజుగౌడ్కు విద్యుత్ షాక్ సర్క్యూట్ అయ్యి అక్కడికక్కడే స్పృహ కోల్పోయి పడిపోయాడు. ఎంతసేపటికి తమ కుమారుడు బసవరాజుగౌడ్ ఇంటికి రాకపోవడంతో తల్లిదండ్రులు పొలంవైపు వచ్చి చూశారు. అప్పటికే బసవరాజుగౌడ్ షాక్కు గురై మృతిచెందాడు. కుమారుడు విద్యుత్ షాక్తో అకాల మరణం చెందడంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపించారు. విషయం తెలుసుకున్న పోలీసులు హెడ్కానిస్టేబుల్ గిడ్డయ్యగౌడ్,పోలీసులు గోవర్ధన్లు సంఘటన స్థలానికి చేరుకుని ప్రమాదానికి గల కారణాలు తెలుసుకున్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఆలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బంధువులు,కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తామని హెడ్కానిస్టేబుల్ గిడ్డయ్యగౌడ్ తెలిపారు. మృతుడికి భార్య,ఇద్దరు పిల్లలున్నారు. కుటుంబానికి పెద్దదిక్కుగా ఉన్న బసవరాజుగౌడ్ మృతిచెందడంతో భార ్య,మృతుడి తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపించారు.

## నారా లోకేష్ 2వేల కి.మీల పాదయాత్రకు సంఘీభావంగా పాదయాత్ర

**మండల కన్వీనర్ అశోక్ యాదవ్**

**ఆలూరు,జూన్ 10,ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ 2వేల కి.మీల పాదయాత్రకు సంఘీభావంగా నేడు ఆలూరు పట్టణంలో ఆర్అండ్బి అతిథిగృహం నుండి సాయిబాబా దేవాలయం వరకు పాదయాత్రను జయప్రదం చేయాలని టిడిపి మండల కన్వీనర్ అశోక్ యాదవ్ పిలుపునిచ్చారు. సోమవారం ఆయన స్థానిక పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గ తెదేపా ఇంచార్జ్ కోట్ల సుజాతమ్మ ఆదేశాల మేరకు ఈ పాదయాత్ర కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆలూరు నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ఉన్న తెదేపా సీనియర్ నాయకులు,కార్యకర్తలు,తెదేపా అనుబంధ సంఘాల నాయకులు పెద్దసంఖ్యలో తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పేర్కొన్నారు.

## అవినీతికి తావులేకుండా సంక్షేమ పథకాలు - ఎమ్మెల్యే

**చాగలమర్రి,జూలై10,ప్రభాతవార్త:** రాష్ట్రంలో సీఎం వైఎస్ జగన్మోహన్రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఎలాంటి అవినీతి లేకుండా అర్హులైన ప్రతిఒక్క లబ్దిదారుడికి చేరుతున్నాయని ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి తెలిపారు.సోమవారం స్థానిక 4,5 సచివాలయాల పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి వచ్చిన ఎమ్మెల్యేకు రాష్ట్ర వైసీపీ మైనార్టీసెల్ కార్యదర్శి షేక్ బాబులాల్,మండల అధ్యక్షులు వీరభద్రుడు,మండల కన్వీనర్ కుమార్రెడ్డిల ఆధ్వర్యంలో వైసీపీ నాయకులు,కార్యకర్తలు భారీ గజమాలతో ఆయనకు ఘనస్వాగతం పలికారు.అనంతరం ఆయన ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు వివరిస్తూ పథకాలు అందనివారిని గుర్తించి పథకాలు అందేలా అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని ఆదేశించారు.తమకు ఇంటి స్థలాలు,పింఛన్లు రాలేదని కొందరు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వెంటనే పరిష్కరిస్తామని వారికి హామీ ఇచ్చారు.ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి ఎన్నో ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేస్తూ భారతదేశంలోనే నంబర్ వన్ సీఎంగా నిలిచారన్నారు.రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా జగన్మోహన్రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని ప్రజలు ఆయనను సీఎం చేసేందుకు సిద్దంగా ఉన్నారన్నారు. తాలుకాలో గత నాలుగేళ్లుగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి సంక్షేమ పథకాలు అందించామన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మహమ్మద్ సోహేల్,మండల ఉపాధ్యక్షులు ముల్లా రఫి,మండల కోఆప్షన్ సభ్యుడు ఇబ్రహీం, మార్కెట్యార్డు డైరెక్టర్ జావీద్,ఎంపిటిసి సభ్యులు లక్ష్మిరెడ్డి,ఫయాజ్,సింగిల్విండో అధ్యక్షుడు దస్తగిరి,నాయకులు గణేష్రెడ్డి,రామసుబ్బారెడ్డి,కొండయ్య, శ్రీనివాసులు,ఖాదర్ బాషా,వెంకటరమణ,చక్రంబీడీ షబ్బీర్,మహబూబ్ బాషా,ప్రచార కార్యదర్శి పెయింటర్ రఫి,మెడికల్ స్టోర్ నాగేంద్ర,ఐడియా బాబు, సుబ్రహ్మణ్యం,రాముడు,రామిరెడ్డి, మాబుసున్నా,రఫి,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతిరైతుకు ఇన్సూరెన్స్ అందించి ఆదుకోవాలి

**సూగూరు(మంత్రాలయం),జూలై 10,ప్రభాతవార్త:** మండలంలోని ప్రతిరైతుకు ప్రభుత్వం పంట ఇనూ ్సరెన్ ్స అందించి ఆదుకోవాలని సిపిఐ నియోజకవర్గఅధ్యక్షులు భాస్కర్ యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల పరిధిలని సూగూరు గ్రామంలో రైతులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాస్బుక్ కలిగి ఉన్న ప్రతిరైతుకు రూ.10,000 ఆర్థిక సహాయాన్ని అందిం చాలన్నారు. కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు.రైతు ఋణమాఫీ చేయాలన్నారు.ఆయా గ్రామాల్లో ఉన్న సచివాల యాల్లో రైతుల పనులు వేగవంతం చేయాలన్నారు.అనంతరం విఆర్ఓ శ్వేతకు వినతిపత్రం సమర్పించారు.

## తెలంగాణ తరహాలో రైతుకు పెట్టుబడి సాయం అందించాలి

**పత్తికొండ,జూన్ 10,ప్రభాతవార్త :** తెలంగాణ తరహాలో ప్రతిరైతుకు పెట్టుబడి సాయం రూ.10వేలు అందించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నబిరసూల్ డిమాండ్ చేశారు. ఏపి రైతుసంఘం రాష్ట్ర సమితి పిలుపుమేరకు అన్ని మండల కార్యాలయాల ముందు ధర్నా కార్యక్రమాలు నిర్వహించారు. అందులో భాగంగా సోమవారం పట్టణంలోని పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించి తహశీల్దార్ కార్యాలయం ముందు రైతుసంఘం తాలుక కార్యదర్శి పెద్దఈరన్న అధ్యక్షతన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నాలుగైదు సంవత్సరాలుగా సరైన వర్షాలు లేక వచ్చిన అరకొర పంటలతో పండిన పంటలకు సరైన గిట్టుబాటు ధరలు లేక పెరిగిన వ్యవసాయ ఖర్చులకు,ఫర్టిలైజర్,పిచికారి మందులకు,వ్యవసాయం గిట్టుబాటు కాక నలిగిపోతున్న తరుణంలో రెండు ఎకరాలకు పైబడిన రైతులందరికి ఎకరాకు రూ.10వేలు చొప్పన పెట్టుబడి సాయం అందించాలన్నారు. రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని లేనిపక్షంలో దశలవారిగా ఉద్యమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం నియోజకవర్గ అధ్యక్షులు ఎం కారన్న,సిపిఐ మండల కార్యదర్శి రాజాసాహెబ్,పట్టణ కార్యదర్శి రామాంజనేయులు,ఏఐటియుసి నాయకులు గుండుభాష,ఎంకె సుంకన్న,ఏఐవైఎఫ్ నాయకులు హనుమేష్,హమాలీ సంఘం నాయకులు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాన్ దిష్టిబొమ్మ దగ్ధం

**చాగలమర్రి,జూలై10,ప్రభాతవార్త:** చాగలమర్రిలోని స్థానిక కేరళ ఆసుపత్రి వద్ద రహదారి పై సోమవారం గ్రామ సచివాలయ వలంటీర్లు జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.తమ పై పవన్ కళ్యాణ్ అసత్యఆరోపణలు చేసినందుకు నిరసనా దిష్టిబొమ్మను దగ్ధం చేసినట్లు వారు తెలిపారు.అలాగే పవన్ కళ్యాణ్కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో మండలంలోని వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## కుంగిన కొత్త కాలువ కల్వర్ట్

**- స్పందనలో ఫిర్యాదు చేసిన జనసేన నాయకుడు అజిత్రెడ్డి**

**అవుకు,జూలై10,ప్రభాతవార్త:** అవుకు మండల జనసేన నాయకుడు అజిత్ కుమార్రెడ్డి సోమవారం స్పందనలో అవుకు పట్టణంలోని కొత్త కాలువ కల్వర్ట్ పూర్తిగా దెబ్బతినిందని ఏ క్షణమైనా కుంగిపోవచ్చని నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు అర్జీ ఇచ్చారు.ఈ సందర్భంగా అజిత్రెడ్డి మాట్లాడుతూ గొల్లలేరు ప్రధాన కాలువ అయిన కొత్త కాలువ కల్వర్ట్ పూర్తిగా దెబ్బతినిందని ఏ క్షణంలోనైనా కుంగిపోవచ్చనని అంతేకాకుండా కాలువ విస్తీర్ణం తగ్గిపోయిందని కలుషితమైన నీరు ఆ కాలువలో కలిసిపోయి వ్యర్థ పదార్థాలతో కాలువలోతు,విస్తీర్ణం తగ్గిపోయాయని కలెక్టర్కు ఫిర్యాదు చేశారు.అదే విధంగా కొత్త కాలువలోని నీరు గొల్లలేరు నుండి పొలాలకు చేరుతున్నాయని అక్కడ పొలాలకు కలుషితమైన నీరు చేరడంతో చౌడు భూములుగా మారుతున్నాయని అలాగే పంట దిగుబడి కూడా మెల్లమెల్లగా తగ్గిపోతుందని అదే విధంగా పాడిపశువులు ఈ నీటిని తాగడంతో అనారోగ్యంపాలవుతున్నాయని ఆయన అర్జీలో పేర్కొన్నారు.అవుకు నుండి కొలిమిగుండ్లకు వెళ్లే ఎన్హెచ్-544 రహదారి పై భారీ వాహనాలు తిరగడం వల్ల కొత్త కాలువ కల్వర్ట్ కుంగిపోయిందని అలాగే రాకపోకలకు తీవ్ర ఇబ్బంది ఏర్పడుతుందని తెలియజేశారు.అంతేకాకుండా మెట్టుపల్లె రహదారి పై సగంలో రోడ్డు పనిని నిలిపివేశారని తెలియజేశారు.ఎన్నిసార్లు అధికారుల దృష్టికి తీసుకుపోయినా అధికారులు నిర్లక్ష్య ధోరణిలో వ్యవహరిస్తున్నారని ఇప్పటికైనా స్పందించి కల్వర్ట్ను బాగు చేయాలని ఆయన కోరారు.

## నాటుసారా విక్రేత అరెస్ట్

**బేతంచెర్ల,జూలై10,ప్రభాతవార్త:** మండల పరిధిలోని కొలుములపల్లె గ్రామానికి చెందిన సి.మద్దిలేటిస్వామి అనే నాటుసారా విక్రేతను సోమవారం అరెస్ట్చేసి కేసు నమోదుచేసినట్లు ఏఎస్ఐ లింగమయ్య తెలిపారు.సమాచారం మేరకు దాడిచేసి గ్రామంలోని దర్గా వద్ద సారా విక్రయిస్తుండగా మద్దిలేటిస్వామిని అదుపులోకి తీసుకుని అతని వద్ద నుండి 10లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నట్లు ఏఎస్ఐ తెలిపారు.

## కోట్ల సుజాతమ్మను విమర్శించేస్థాయి నీకు లేదు..

**- తెదేపా వాల్మీకి బోయ సాధికారిత కమిటీ జిల్లా అధ్యక్షులు భాస్కర్ నాయుడు**

**ఆలూరు,జూన్ 10,ప్రభాతవార్త :** ఆలూరు తెదేపా ఇంచార్జ్ కోట్ల సుజాతమ్మను విమర్శించేస్థాయి చిప్పగిరి వైసిపి మండల కన్వీనర్ ఏరూరు రంగస్వామికి లేదని తెలుగుదేశం పార్టీ వాల్మీకి బోయ సాధికారిత కమిటీ జిల్లా అధ్యక్షులు భాస్కర్ నాయుడు అన్నారు. సోమవారం పట్టణంలోని తెదేపా పార్టీ కార్యాలయంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు భాస్కర్ నాయుడు మాట్లాడుతూ గత రెండ్రోజుల క్రితం చిప్పగిరి వైసిపి మండల కన్వీనర్ ఏరూరు రంగస్వామి కోట్ల సుజాతమ్మపై విమర్శలు చేశారని గత కాంగ్రెస్ ప్రభుత్వంలో కోట్ల సుజాతమ్మ ఎమ్మెల్యేగా డోన్ నియోజకవర్గం ఎంత అభివృద్ధి జరిగిందో అక్కడికి వెళ్లి తెలుసుకుంటే బాగుంటుందన్నారు. వాస్తవాలు తెలుసుకుని మాట్లాడితే బాగుంటుందని ఎవరో చెప్పిన మాటలు విని మాట్లాడడం మంచి పద్ధతి కాదన్నారు. ఫ్యాక్షన్ ఎవరు ప్రోత్సహించారో ప్రజలకు తెలుసునన్నారు. ఆలూరు కోట గడ్డపై ప్రజలకు మంచినీళ్లు లేక అవస్థలు పడుతుంటే వారి కోసం ప్రత్యేకంగా ఓఎస్ఆర్ ట్యాంకు నిర్మించి పైప్లైన్ ద్వారా మంచినీరు అందించిన ఘనత తనదేనన్నారు. ఆలూరు తెదేపా ఇంచార్జ్ కోట్ల సుజాతమ్మ,తెదేపా జిల్లా అధ్యక్షులు బిటి నాయుడు తన సేవలు గుర్తించి తెదేపా వాల్మీకి బోయ సాధికారిత కమిటీ జిల్లా అధ్యక్షులుగా నియమించారన్నారు. అలాంటి వారిపై విమర్శలు చేయడం మంచిపద్ధతి కాదన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ అశోక్,జిల్లా నాయకులు సోమశేఖర్ నాయుడు,నాగరాజు,కొమ్ము రామాంజనేయులు,పట్టణ అధ్యక్షులు చంద్రశేకర్, రాముయాదవ్,లక్ష్మీపతి,బసప్ప,శివ,మల్లి తదితరులు

## నకిలి డాక్యుమెంట్లతో ప్రభుత్వ స్థలం కబ్జా

**నందికొట్కూరు,జూలై 10,ప్రభాతవార్త:**

పట్టణంలోని వాల్మీకినగర్ నందు సర్వే నెం.354ఏ/2లో గల పబ్లిక్ టాయిలెట్ దగ్గర ఉన్న మున్సిపాల్టికి ఎందిన ఖాళీ స్థలాన్ని బోయ శివశంకర్ అనే వ్యక్తి కబ్జా చేసి ఇల్లు నిర్మాణం చేపట్టబోతున్నాడని స్తానికులు తహసిల్దార్ రాజశేఖర్బాబుకు ఫిర్యాదు చేశారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతు నకిలి డాక్యుమెంట్లు సృష్టించి ప్రభుత్వ స్థలాలను స్వాధీనం చేసుకుంటున్నారని దీనిపై వెంటనే స్పంధించి తగు చర్యలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో వాల్మీకి సంఘం నాయకులు స్వాములు, నాగేశ్వరరావు, శేఖర్, వేంకటేశ్వర్లు, కృష్ణ, ఉపేంద్ర, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికే స్పందన

**హాలహర్వి,జూన్ 10,ప్రభాతవార్త :**

ప్రజా సమస్యల పరిష్కారం కోసమే స్పందన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ మల్లికార్జునస్వామి,ఎంపిడిఓ ఆంటోనిలు తెలిపారు. సోమవారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం స్పందన కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. ఆయా గ్రామాల ప్రజలు స్పందన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని సమస్యల పరిష్కారం కోసం స్పందనలో అర్జీలు ఇస్తే పరిశీలించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు. స్పందనలో భూ సమస్యల పరిష్కారం ఇంటిస్థలం కోసం,కొత్త రేషన్ కార్డుల మంజూరు కొరకు,పెన్షన్ల మంజూరు కొరకు అర్జీలు వచ్చినట్లు వారు తెలిపారు. అర్జీలను పరిశీలించి ఆన్లైన్లో నమోదు చేసి అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఆయా గ్రామాల్లో విఆర్ఓలు,పంచాయతీ సెక్రటరీలు గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్డి మల్లికార్జున,ఏఓ శివశంకర్,ఎంఈఓ ఈరన్న,పిఆర్ఏఈ వెంకటేశ్వర్లు,హౌసింగ్ ఏఈ శరణబసవ పాల్గొన్నారు.

## రక్తదానం చేసి ప్రాణదాతలు అవ్వాలి

హొళగుంద,జూన్ 10,ప్రభాతవార్త

ప్రతిఒక్కరు రక్తదానం చేసి ప్రాణదాతలు అవ్వాలని జనసేన ఆర్గనైజేషన్ నాయకులు విరుపాక్షి,రామకృష్ణ,ఎస్కె గిరి,ఫోటోగ్రాఫర్ పీర్సాబ్లు అన్నారు. సోమవారం మండల పరిధిలోని హెబ్బటం గ్రామంలో హెబ్బటం యువత ఆద్వర్యంలో శ్రీ సవారమ్మ అవ్వ దేవాలయం నందు రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన శిబిరంలో 32మంది రక్తదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని దానాల్లో కెల్ల రక్తదానం గొప్పదన్నారు. నేడు దేశంలో రక్తం అందక 2ని॥లకు ఒకరు చనిపోతున్నారన్నారు. కేవలం వందలో 5మంది మాత్రమే రక్తదానం చేస్తున్నారని కావున రక్తదానం చేసే వారి సంఖ్య మెరుగుపడాలని వారన్నారు. రక్తదానం చేయడం వల్లమనిషి గుండెనొప్పి,క్యాన్సర్,స్థూలాకాయం నుండి కాపాడుకోవచ్చన్నారు. రక్తదానం చేయడం వల్ల ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ,శ్రీనివాసరెడ్డి,మనోజ్,మంజునాథ్రెడ్డి,ఎసయ్య, నాగరాజు,గ్రామస్తులు తదితరులున్నారు.

## పవన్కళ్యాణ్ ఆ మాటలు వెనక్కి తీసుకోవాలి..

**- వైసిపి యువ నాయకులు కాకర్ల శాంతికుమార్**

**దేవనకొండ,జూన్ 10,ప్రభాతవార్త**

వాలంటరీలపై అసత్య ఆరోపణలు చేసిన జనసేన అధినేత పవన్కళ్యాణ్ ఆ మాటలు వెనక్కి తీసుకోవాలని వైసిపి యువ నాయకులు కాకర్ల శాంతికుమార్ అన్నారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ మొన్న జరిగిన ఏలూరు వారాహి బహిరంగ సభలో పవన్కళ్యాణ్ మాట్లాడుతూ వాలంటరీలు గ్రామాల్లో ఆడపిల్లలు ఎవరినైనా ప్రేమిస్తున్నారా..కుటుంబాల్లో ఎవరైనా వితంతువులు ఉన్నారా..ఇలా వాలంటరీల వద్ద నుండి సమాచారం సేకరించి హ్యూమన్ ట్రాఫికింగ్ చేస్తున్నారని చెప్పడం దారుణమన్నారు. నేడు దేశంలో ఎక్కడా లేని విధంగా సిఎం జగనన్న వాలంటరీలను నియమించి పేదప్రజల ఇంటి దగ్గరికే సంక్షేమ పథకాలు అందిస్తున్నారని కరోనా టైంలో కూడా బంధుమిత్రులు ఇళ్లకు రానప్పుడు వాలంటరీలు ఇంటింటికి తిరిగి మందులు, పాలు,పెరుగు అందించారన్నారు. మంచం దిగలేని వృద్దులకు 1వ తేదీన ఉదయాన్నే ఇంటికొచ్చి పెన్షన్లు ఇస్తున్నారని ఇలాంటి వారిపై ఆరోపణలు చేయడం తగదన్నారు.

## ప్రజల సౌలభ్యం కొరకే వాలంటరీ వ్యవస్థ

**- కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్**

**కర్నూలు రూరల్,జూన్ 10,ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి ప్రజల సౌలభ్యం కొరకే వాలంటరీ వ్యవస్థ,సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేశారని కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ అన్నారు. సోమవారం స్టాంటనపురంలోని తన పార్టీ కార్యాలయంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏలూరులోని వారాహి యాత్ర నందు పవన్ కళ్యాణ్ వాలంటరీ వ్యవస్థపై దిగజారుడు ఆరోపణలు చేయడం సరికాదన్నారు. తమ గ్రామాల్లో రూ.5వేలు గౌరవ వేతనం పొందుతూ తమ గ్రామానికి గ్రామస్తులకు సేవలు చేస్తున్న వాలంటరీలను గౌరవించకుండ వారిపై నీచమైన కామెంట్లు సరికాదని అన్నారు. రాష్ట్రంలోని వాలంటరీలు అందరు పవన్కళ్యాణ్పై తిరగబడక ముందే ఆయన వాలంటరీలందరికి క్షమాపణ చెప్పాలని లేకపోతే అతనికి వాలంటరీలు బుద్ధి చెబుతారన్నారు. నోబెల్ అవార్డు పొందిన వారు సైతం వాలంటరీ వ్యవస ్థను కొనియాడుతుంటే కనీసం ఎన్నికల్లో వార్డుమెంబర్గా కూగా గెలవని పవన్కళ్యాణ్ ఇలా మాట్లాడడం సరైంది కాదన్నారు. జగన్ ముఖ్యమంత్రిగా భాద్యతలు చేపట్టిన తర్వాత ఎన్నో వ్యవస్థలో మార్పులు తీసుకొచ్చారన్నారు. ఈ సర్వే ద్వార ఎన్నో ఏళ్లుగా పెండింగ్లో ఉన్న భూసమస్యలు శాశ్వతంగా పరిష్కారం అవుతాయన్నారు. ఈ రీసర్వేలో కీలకం సచివాలయ సిబ్బంది మరియు వాలంటరీలేనని ఆయన గుర్తుచేశారు. అలాగే వాలంటరీ వ్యవస్థ ద్వారా సంక్షేమ పథకాలు ఇంటి వద్దకే చేరుతున్నాయన్నారు. పవన్ కళ్యాణ్ రాజకీయాల కోసం ఇలాంటి అసత్య ఆరోపణలు చేస్తున్నారని వెంటనే బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల జడ్పిటిసి ప్రసన్నకుమార్,మాజీ మండల ఉపాధ్యక్షులు డి వాసు, ఉల్చాల సర్పంచ్ విద్యాసాగర్ పాల్గొన్నారు.

## గుండెపోటుతో మృతిచెందిన కుటుంబానికి బైరెడ్డి శబరి రూ. 10వేలు అర్థికసహాయం

**పగిడ్యాల, జూలై 10, ప్రభాతవార్త :** పగిడ్యాల మండలం నెహ్రూనగర్లో గుండెపోటుతో మృతి చెందిన సుబ్బయ్య(40) సోమవారం మృతి చెందారు. కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. ఈ సమాచారం తెలుసుకున్నా బిజెవైఎం రాష్ట్ర ప్రధానకార్యదర్శి డాక్టర్ బైరెడ్డి శబరి వారి కుటుంబసభ్యులను ఓదార్చి రూ. 10వేలు అర్థికసహాయం అందించారు. ఈ కార్యక్రమంలో నెహ్రూనగర్ సర్పంచ్ కూరాకుల రాజేశ్వరి, మండల బిజెపి అధ్యక్షుడు టి.నరసింహానాయుడు, నాయకులు ధర్మక్షేత్ర, కట్టుబడి భాస్కర్ నాయుడు, ఏసన్న, ఈశ్వరయ్య, సుధాకర్, సోలిపురం, శ్రీను , గుజ్జుల మహేష్ నాయుడు, మద్దిలేటి, దేవరాజు, బిజెవైఎం మండల అధ్యక్షులు నాగస్వామి కార్యకర్తలు పాల్గొన్నారు.

## కర్ణాటక మద్యం స్వాధీనం

**మాధవరం(మంత్రాలయం),జూలై 10 ప్రభాతవార్త:** మండల పరిధిలోని మాధవరం సర్కిల్ వద్ద కర్ణాటక మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు మాధవరం ఎస్ఐ కిరణ్బాబు సోమవారం విలేకరులకు తెలిపారు.వివరాల మేరకు ఆదోని మండలం జాలమంచి గ్రామానికి చెందిన గవిగట్టు మునీంద్రమ్మ అనే మహిళకర్ణాటక మద్యం తరలిస్తున్నారన్న సమాచారంతో తమ సిబ్బందితో తనిఖీ చేయించి మద్యాన్ని పట్టుకున్నట్లు చెప్పారు.ఈ మమహిళ వద్దనుండి 192 ఒరిజినల్ ఛాయిస్ టెట్రా పాకెట్లను స్వాధీనం చేసుకున్నామన్నారు.మహిళపై కేసు నమోదు చేసి రిమాండ్కు తరలించినట్లు పేర్కొన్నారు.వీరివెంట సిబ్బందిభాస్కర్,నిర్మల తదితరులు ఉన్నారు.

## ఉపాధ్యాయుడు తిమ్మప్పకు సన్మానం

**పత్తికొండ,జూన్ 10,ప్రభాతవార్త :** పట్టణంలోని శాంతి టాలెంట్ స్కూల్లో గత 22ఏళ్లుగా ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహించిన తిమ్మప్ప తన వ్యక్తిగత కారణాల రీత్య విధుల నుంచి తప్పుకోవడంతో ఆయనను పాఠశాల యాజమాన్యం,ఉపాధ్యాయ బృందం 5గ్రాముల బంగారు ఉంగరం,నూతన వస్త్రాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా పాఠశాల కరస్పాండెంట్ విజయలక్ష్మి, ఎస్టియు నాయకులు సత్యనారాయణ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగరాజు,హమీద్,రహంతుల్లా,నాగేశ్వరరావు,విజయ భారతి, షేక్ రేష్మ, శాంతి,భారతి,ధనలక్ష్మి,కళావతి,శ్రీవిద్య,సరోజ,సుశీల,విద్యార్థులు పాల్గొన్నారు.

## నాలుగు నెలలుగా తంబువేయించుకుంటున్నారు

**- బియ్యం వేయడంలేదు నాలుగునెలలుగా ఇదే పరిస్థితి**

**పగిడ్యాల, జూలై 10, ప్రభాతవార్త :** నాలుగు నెలలుగా తంబు వేయించుకుంటున్నారు కానీ బియ్యం మాత్రం వేయడంలేదనీ నాలుగు నెలలనుండి ఇదే పరిస్థితనీ మండలంలోని వనములపాడు గ్రామానికి చెందిన రామపుల్లారెడ్డి, నాగేశ్వరరావు సోమవారం స్పందన కార్యాక్రమలో డిప్యూటీ తహశీల్దార్ మురళికి వివరించారు. సక్రమంగా బియ్యం వేయకుండా అక్రమాలకు పాల్పడటంతో డీలర్ను తొలగించారనీ, ఇన్చార్జిడీలరు ను నియమిస్తే తంబువేయించుకుని బియ్యం రాగానే వేస్తాననీ చెపుతూ వేయడంలేదనీ తెలిపారు. స్పందించిన డిపూ ్యటీ తహశీల్దార్ మురళి డీలర్ను సస్పెండ్ చేయడం జరిగిందనీ, విజిలెన్స్ అధికారులకు నివేదిక పంపామనీ క్లియర్కాగానే బియ్యంకార్డుగల వినియోగదారులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం జరుగుతుందనీ తెలిపారు.

## ఇంటర్ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలి

**ఆదోని రూరల్,జూన్ 10,ప్రభాతవార్త**

ఇంటర్మీడియట్ విద్యార్థులు ఎదుర్కొంటున్నటువంటి సమస్యలను పరిష్కరించాలని బహుజన డెమొక్రటిక్ స్టూడెంట్ ఫెడరేషన్(బిడిఎస్ఎఫ్) రాష్ట్ర కన్వీనర్ పగడాల రమేష్ అన్నారు. సోమవారం సబ్ కలెక్టర్ అభిషేక్కుమార్కి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో ఒక ప్రభుత్వ జూనియర్ కళాశాల లేకపోవడం చాలా దౌర్భాగ్యకరమన్నారు. ఇంటర్ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందచేయాలని ఆయన కోరారు. అలాగే నారాయణ,శ్రీ చైతన్య లాంటి కళాశాలల్లో ఒక్కో విద్యార్థికి రూ.40వేలు చెప్పున వసూలు చేస్తున్నారని అలాంటి పాఠశాలలపై చర్యలు తీసుకోవాలన్నారు. లేనిపక్షంలో పెద్దఎత్తున పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యోహాన్, సాయి,జ్ఞానేశ్వర్, వెంకటేష్,పవన్,యుగంధర్, నాయకులు పాల్గొన్నారు.

# పగిడ్యాల దళితకాలనీలో నీటి సమస్య

- తాగునీటివసతి కల్పించడంతో వివక్షత
- సతమతమైపోతున్న కాలనీవాసులు
- పట్టించుకోని అధికార యంత్రాంగం

**పగిడ్యాల, జూలై 10,ప్రభాతవార్త :** పగిడ్యాలలోని దళితకాలనీలో మంచినీటిసమస్యతో సతమతమైపోతున్నామనీ, ప్రజాప్రతిధులుగానీ, అధికారులు గానీ పటి ్టంచుకోవడంలేదనీ, తాగునీటి వసతి కల్పించడంలో దళితకాలనీపట్ల వివక్షత చూపుతున్నారనీ దళితకాలనీ వాసులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. సోమవారం దళితకాలనీ వాసులు సుధీర్, పవన్, రంగ, ఉశేనయ్య,వెంకటేశ్వర్లు చిన్న గ్రామ పంచాయతీ కార్యదర్శికి, స్పందన వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు విలేఖరులతో మాట్లాడుతూ దళితకాలనీలోని క్రెమ్మగుడి, దేవిడ్ఇంటిసందు, పెద్దబజార్ ఇంటి సందు ఈ మూడు సందులలో 50కుటుంబాలు ఉంటాయనీ వీరందరికి తాగునీటి వసతి లేనందున తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామన్నారు. ప్రజాప్రతినిధు లకు అధికారులకు పలుమార్లు వినతిపత్రాలు సమర్పించినా ఫలితం మాత్రం లేదన్నారు. యేళ్లతరబడి మంచి నీటివసతికి నోచుకోవడంలే దన్నారు. ఎన్నికల సందర్భంగా వచ్చిన ప్రతినాయకుడు తాగునీటి సమస్య పరిష్కరిస్తామనీ చెపుతారు గెలిచిన అనంతరం పట్టించుకున్న పాపాన పోలేదనీ అవేదన వ్యక్తం చేశారు. దళితులమైనందున తమ పట్ల తాగునీటి వసతికల్పించడంలో వివక్షత చూపుతున్నారనీ, తాము దళితులము తాగునీటికికూడా నోచుకోలేమా అనీ విచారం వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు మారినా తమకు తాగునీటివసతి కల్పించడం



లేదన్నారు. గ్రామంలోని అన్నికాలనీలకు కొళ్లాయిలు ఏర్పాటు చేసి తాగునీటివసతి ఏర్పాటు చేశారనీ కానీ తమ ఒక్కకాలనీలోని మూడు సందులకు 50కుటుంబాలకు మాత్రమే కొళ్ళాయి వసతిలేదనీ మం చినీటి సమస్యను మానవ దృక్పథంతో అలోచించి ఇప్పటికైనా సంబం ధిత అధికారులు గానీ ప్రజాప్రతినిదులు గానీ స్పందించి కొళ్లాయిలు ఏర్పాటుచేసి తాగునీటి వసతి కల్పించాలనీ దళితకాలనీవాసులు సుధీర్, పవన్, రంగ, ఉశేనయ్య, వెంకటేశ్వర్లు చిన్న కోరారు.

## విఆర్ఓల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా విఆర్ఓ నాగేంద్ర



**తుగ్గలి, జూలై10,ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విఆర్ఓల సంఘం ఉపాధ్యక్షుడుగా విఆర్ఓ నాగేంద్రను ఏకగ్రీవంగా ఎంపిక చేయడం జరిగింది. ఆదివారం విజయవాడలో జరిగిన రాష్ట్ర విఆర్ఓల సంఘం ఎన్నికల్లో కృష్ణాజిల్లాకు చెందిన కోన ఆంజనేయులు, ఉపాధ్యక్షునిగా రాతన విఆర్ఓ నాగేంద్రను ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర విఆర్ఓలు సంఘం ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికైన విఆర్ఓలను తోటి విఆర్ఓలు పూలమాలతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాష్ట్ర విఆర్ఓల సంఘం ఉపాధ్యక్షుడు నాగేంద్ర మాట్లాడుతూ గ్రామ రెవెనూ ్య అధికారుల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానన్నారు.

## పందెంకు మేము సై..!

:- టిడిపి రాష్ట్ర సాధికార సమితి సభ్యులు మల్లికార్జున



**పెద్దకడుబూరు, జూలై 10,ప్రభాతవార్త :** మొన్న మాజీ ఎంపిపి రఘురాం బాలనాగిరెడ్డి గెలుపు ఖాయమని పత్రికా ప్రకటనలో పందెం కాశా రని..తిక్కారెడ్డి గెలుపు ఖాయమని రూ.2కోట్ల పందెంకు మేము సై పందెం డబ్బులు ఉరుకుంద ఈరన్న స్వామి దగ్గర డిపాజిట్ చేద్దామని టిడిపి రాష్ట్ర సాధికార సమితి సభ్యులు డి మల్లికార్జున అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ నీది అవినీతి సొమ్ము..మాది కష్టార్జితం..నీవు ఎంపిపిగా పనిచేశావు..నీ భార్య రాష్ట్ర ఖాదీ బోర్డు చైర్మన్‌గా ఉంది..మీరు మన మండలానికి గాని..గ్రామానికి గాని..కనీసం మన కురువ కులానికి గాని ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. గ్రామంలో మన కురువగేరిలో టిడిపి వెంట ఎంతమంది ఉన్నారో..వైసిపి వెంట ఎంతమంది ఉన్నారో..పంచాయతీ కట్ట దగ్గర నిరూపిద్దామన్నారు. దానికి నీవు సిద్దమేనా..తాగునీటి కొళాయి ఇంటింటికి ఇచ్చామని చెప్పారు. మీరు మేము గ్రామంలో పర్యటిద్దాం..మీరు చెప్పింది నిజమైతే మేము రాజకీయ సన్యాసం తీసుకుంటామన్నారు. మీరు చెప్పింది అబద్దం అయితే మీ ఎమ్మెల్యే రాజీనామా చేస్తాదా..ఈ విషయంపై గ్రామంలోకి ఎప్పుడు పోదాం..సమయం మీరే చెప్పండి ఇతరులపై ఆరోపణలు చేసేటప్పుడు వెకనా ముందు ఆలోచించి ఆరోపించాలన్నారు. అంతేకాని ఉన్నవి లేనట్లు లేవని ఉన్నట్లు ఆరోపిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టౌన్ కార్యదర్శి మీ సేవ ఆంజనేయులు,బిసి సెల్ నాయకులు తలారి అంజి,మెట్రూ ఈరన్న తదితరులు పాల్గొనా ్నరు.

## భూములపై తప్పుడు లెక్కలు దారుణం



**మద్దికెర, జూలై 10,ప్రభాతవార్త :** మండల పరిధిలోని బొమ్మనపల్లి గ్రామం నందు 192ఎకరాల సాగుభూమి ఉండగా కేవలం 100ఎకరాలు ఉందని అధికారులు తప్పుడు లెక్కలు చెప్పడం ఎంతవరకు సమంజసమని సిపిఐ జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు హనుమప్ప ధ్వజమెత్తాడు. సోమవారం స్పందన కార్యక్రమంలో తహశీల్దార్ నాగభూషణంకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొత్తం భూమిని నిరుపేదలకు పంచేవరకు సిపిఐ ఆద్వర్యంలో పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామన్నారు. అలాగే పాఠశాలలో పనిచేసే వర్కర్లకు పనిభారం తగ్గించి సకాలంలో జీతాలు చెల్లించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాగరాజు,కోదండ రాముడు, పక్కీరప్ప తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు మౌలిక వసతులు కల్పించాలి



**దేవనకొండ, జూలై10,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన దేవనకొండలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు మౌలిక వసతులు కల్పించాలని ,ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని సిపిఐ మండల ప్రధాన కార్యదర్శి ఎం నరసరావు డిమాండ్ చేశారు. సోమవారం సిపిఐ ఆద్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 44గ్రామాలకు కేంద్రంగా ఉన్నటువంటి దేవనకొండ నందు ఒకే ఒక ప్రభుత్వ ఆసుపత్రి ఉండడం వల్ల మెరుగైన వైద్యం కోసం సుదూర ప్రాంతాలకు వెళ్తున్నారన్నారు. ఖాళీగా ఉన్న స్టాఫ్ నర్సు పోస్టులను భర్తీ చేయాలన్నారు. ల్యాబ్ టెక్నీషియన్ పోస్ట్‌కొరత వలన రక్త పరీక్షల కోసం రోగులు,గర్భిణులు,బాలింతలు సైతం ప్రైవేటు క్లినిక్‌లను ఆశ్రయిస్తున్నారన్నారు. కావున ల్యాబ్ టెక్నీషియన్ పోస్టును తక్షణమే భర్తీ చేయాలన ఆనరు. అలాగే రెగ్యులర్ మహిళా డాక్టర్ ఉండేలా చర్యలు తీసుకుని ఆరోగ్యశ్రీ కింద కాన్పులు చేసేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. గర్భిణులు,బాలింతలకు భోజన వసతి కల్పించాలని, మండల కేంద్రం నందు 24గంటల వైద్యం అందుబాటులో ఉండేవిధంగా మెరుగైన వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు మధు,సిపిఐ మండల నాయకులు తిమ్మప్ప, సుల్తాన్,భాష,రంగన్న,దస్తగిరి,నాగరాజు, గోపాల్,రమేష్, లక్ష్మణస్వామి, ఉస్మాన్, రామ్‌లక్ష్మణ్,మహేష్,జనార్ధన్,మునిస్వామి తదితరులున్నారు.

## గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించాలి



**కర్నూలు రూరల్,జూలై 10,ప్రభాతవార్త :** గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించాలని సిపిఎం మండల కార్యదర్శి ఉసేనయ్య, మండల నాయకులు రాఘవేంద్రలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల పరిధిలోని గార్గేయపురం,పసుపు ల,దిన్నేదేవరపాడు, గొందిపర్ల,పంచలింగా ల గ్రామాల్లో సిపిఎం గ్రామ కమిటీ నాయ కులతో కలిసి పర్యటించి గ్రామ సచివాల య అధికారులకు వినతిపత్రాలను అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని అనేక గ్రామాల్లో డ్రైనేజీ నిర్మాణాలు లేక మురికినీరు నిల్వ ఉండి దుర్వాసన వెదజల్లి దోమల బెడదతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. తాగడానికి సురక్షితమైన మంచినీరు లేక అపరిశుభ్రమైన నీరు తాగి రోగాల బారిన పడుతున్నా పరిస్థితి ఉందన్నారు. అలాగే సామూహిక మరుగుదొడ్లు లేక ఇళ్ల దగ్గర మరుగుదొడ్లు నిర్మించుకునే స్థోమత లేక అనేక గ్రామాల్లో బహిరంగ ప్రదేశాల్లో మల,మూత్ర విసర్జన చేస్తున్న పరిస్థితి గార్గేయపురం, పసుపుల,దిన్నేదేవరపాడు పంచాయతీల్లో ప్రధానంగా ఉందని ఇది చాలా అవమానకరమన్నారు. వెంటనే సామూహిక మరుగుదొడ్లు నిర్మించి మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే గ్రామాల్లో వీధి స్థంబాలు పగిలిపోయాయని వెంటనే వాటిని తొలగించి కొత్త స్థంబాలు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్రాముడు,సిపిఎం మండల నాయకులు ఆంజనేయులు,శ్రీరాములు, సుధాకర్,బిసన్న,నరసింహులు,నాయకులు ఏసన్న,దివాకర్,సంజన,భూసన్న,ఈశ్వరయ్య,గోపాల్, మస్తాన్,మధు,రాజు తదితరులున్నారు.

## కూరగాయల మార్కెట్‌లో సిపిఐ నిరసన



**నందికొట్కూరు,జూలై 10,ప్రభాత వార్త:** పెరిగిన కూరగాయలు మరియు నిత్యావసర వస్తువుల ధరలను వెంటనే తగ్గించాలని అలాగే సబ్సిడి ధరలతో ప్రజలకు ఇవ్వాలని సిపిఐ నాయకులు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వి.రఘురాంమూర్తి, రమేష్‌బాబు డిమాండ్ చేశారు. ఈ సంధర్భ ంగా వారు మాట్లాడుతు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న విధానాల వలన ప్రజలు నిత్యం వాడే నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటాయని దీనికి భాధ్యత వహించి ప్రభుత్వం వెంటనే తగు ర్యలు తీసుకోవాలని వారు కోరారు. అనంతరం ర్యాలీగా వెళ్ళి తహసిల్దార్ రాజశేఖర్‌బాబుకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు ఏఐకెఎస్ మండల నాయకులువి.కృష్ణ, వెంకటేశ్వర్లు, రాముడు, శ్రీనువాసులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన విద్యావిధానంతో..ప్రభుత్వ విద్య నాశనం..!



**ఆలూరు,జూలై 10,ప్రభాతవార్త :** నూతన విద్యావిధానంతో ప్రభు త్వ విద్య నాశనమైందని ఎస్ఎఫ్ ఐ మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు మైనా,ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్దుల్లాలు అన్నారు. సోమవారం పట్టణంలోని ప్రభు త్వ జూనియర్ కళాశాలలో ఎస్ ఎఫ్ఐ జనరల్ బాడీ సమావేశాన్ని మండల అధ్యక్షులు లక్ష్మినారాయణ అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి హాజరైన ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు మైనా,జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్దుల్లాలు మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం విద్యావిధానంలో సంస్కరణల పేరుతో జాతీయ నూతన విద్యావిధానాన్ని తీసుకొచ్చిందన్నారు. దాని పర్యావ్యసనాలు రాష్ట్ర విద్యారంగంలో స్పష్టంగా కనిపిస్తున్నాయన్నారు. గడిచిన 25ఏళ్లుగా దేశంలో అమలు చేస్తున్న విద్యావిధానాలతో విద్యపట్ల ప్రభుత్వాలు సామాజిక భాద్యత నుంచి నెమ్మదిగా తప్పుకోవడంతో విద్య ప్రైవేటీకరణ,కార్పొరేటీకరణ జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్ఈపిలో ఉన్న అంశాలన్నింటిని వేగంగా అమలు చేస్తుందన్నారు. గత ఏడాది ప్రారంభమైన ఆన్‌లైన్ శిక్షణ కార్యక్రమాల నుంచి ఒక్కొక్క అంశాన్ని పరిశీలిస్తే పబ్లిక్ ప్రైవేటు భాగస్వామ్యం,డిజిటల్ బోధన,వర్ ్క సర్దుబాటు,ఒకే మీడియంకు పరిమితం చేయడంతో పాటు రేషనలైజేషన్ పేరుతో వేలాది పాఠశాలలను మూసి వేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలు మూసివేసే లక్ష ్యంగా రాష్ట్ర సర్కార్ ఎన్ఈపిని అమలు చేస్తున్నదనా ్నరు. విద్యాహక్కు చట్టానికి రాష్ట్ర ప్రభుత్వమే తూట్లు పొడుస్తుందన్నారు. ఈ చర్యలు ఇంకా కొనసాగే ప్రమాదం ఉందన్నారు. డిజిటల్ క్లాస్ రూంల పేరిట ఉపాధ్యాయులు అవసరం లేకుండ తరగతుల నిర్వాహణ ఎన్ఈపిలో ప్రధాన భూమిక పోషించనుందనా ్నరు. ఉపాధ్యాయులు లేకుండ నాణ్యమైన విద్య ఏవిధంగా అందుతుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు గోవర్ధన్,మండల కార్యదర్శి పోతురాజు,ఉపాధ్యక్షులు గిరిమూర్తి,ధనుంజయ,పరమేష్ తదితరులున్నారు.

## బిసి గర్ల్స్ హాస్టల్ వార్గెన్‌పై చర్యలు తీసుకోవాలి



**ఆదోని రూరల్,జూలై 10,ప్రభాతవార్త :** పట్టణంలో ఉన్నటువంటి బిసి గర్ల్స్ హాస్టల్ వార్డెన్‌పై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్ష,కార్యదర్శులు భరత్,శ్రీనివా సులు డిమాండ్ చేశారు. సోమవారం ఎస్ఎఫ్ఐ ఆద్వర్యంలో స్థానిక సబ్‌కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ బిసి గర్ల్స్ హాస్టల్ విద్యార్థులకు ఉడికీ ఉడకని అన్నం పెడుతున్నారని అలాగే హాస్టల్‌లో మెనూ కూడా పాటించడం లేదన్నారు. అధికారులు వెంటనే స్పందించి వార్డెన్‌పై చర్యలు తీసుకోవాల న్నారు. అలాగే విద్యార్థులతో పనులు చేయించిన వారిపై చర్యలు తీసుకుని బిసి గర్ల్ ్స హాస్టల్‌లో సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఎస్ఎఫ్ఐ నాయకులు గణేష్,నాగరాజు, రామస్వామి,గౌస్,సంయుక్త,నాగవేణి, రూప,రోజా విద్యార్థులు పాల్గొన్నారు.

## ఐ సి డి ఎస్‌కు బడ్జెట్ పెంచాలి



**కర్నూలు మున్సిపల్, జూలై 10, ప్రభాతవార్త:** ఐ సి డి ఎస్ పథ కానికి బడ్జెట్ పెంచాలని అంగన్ వాడీ ఉద్యోగులకు తెలంగాణ ప్రభుత్వం కంటే అదనంగా వేతనం పెంచి కనీసం 15 వేల రూపాయలు ఇవ్వాలని సిఐటి యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎంఎ గఫూర్ అన్నారు. అంగన్‌వాడీ ఉద్యోగులు తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కొరకు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా కర్నూలు ధర్నాచౌక్ దగ్గర 36 గంటల ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈసందర ్భంగా గఫూర్ మాట్లాడుతూ అధికారంలోకి వస్తే తెలంగాణ ప్రభుత్వం కంటే ఎక్కువగా వేతం ఇస్తామని జగన్ హామి ఇచ్చారని ఇచ్చిన మాట ప్రకారం వేతం పెంచాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ పథకమైన ఐసిడిఎస్‌కు బిజెపి అధికారంలోకి వచ్చిన తరువాత బడ్జెటు తగ్గిస్తు వస్తుందని విమర్శించారు. బడ్జెట్ తగ్గించడం వల్ల పథకం నడిపించే పరిస్థితి లేదని ఐసిడిఎస్‌కు బడ్జెట్ కేటాయింపులు పెంచాలని డిమాండ్ చేశారు. పక్కా రాష్ట్రమైన కర్నాటకలో అంగన్‌వాడీ ఉద్యోగులు 10 రోజుల పాటలు అందోళన చేసి అప్పటి ప్రభుత్వం మెడలు వచ్చి హక్కులు సాధించుకున్నారని ఆయన పేర్కొన్నారు. సిఐటియు జిల్లా శ్రామిక మహిళ కన్వీనర్ పి నిర్మల మాట్లాడుతూ అంగన్‌వాడీ సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు పోరాటం కొనసాగిస్తామని తెలిపారు.జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పిఎస్ రాధకృష్ణ, ఎండి అంజిబాబులు మాట్లాడుతూ అంగన్‌వాడీ ఉద్యోగులు చేస్తున్న అందోళన చాల న్యాయమైనదని వారి అందోళనకు సిఐటియు సంపూర్ణ మద్దతు ఇస్తుందన్నారు.

## నూతన ఎస్ఐగా అశోక్ బాధ్యతలు



**పాణ్యం, జూలై 10, ప్రభాతవార్త:** పాణ్యం నూతన ఎస్ఐగా పి అశోక్ సోమవారం బాధ్యతలు తీసుకున్నారు. గతంలో వున్న ఎస్ఐ సుధాకర్‌రెడ్డి డోన్ రూరల్‌కు బదిలీ అయ్యారు. ఈసందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు, ప్రజలు అందరు సహకరిస్తే అందుబాటులో ఉండి సేవలు అందిస్తానని తెలిపారు. జూదం, అసాంఘీక కార్యక్రమాలు నాటుసారాపై ప్రతే ్యక నిఘా పెట్టడం జరుగుతుందన్నారు.

## భవిష్యత్తుకు గ్యారెంటీ పథకంతో విజయం తధ్యం



**కర్నూలు న్యూసిటి, జూలై 10, ప్రభాత వార్త:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఏపీ ప్రజల అభ్యున్నతి కోసం భవిష్యత్తుకు గ్యారెంటీ పేరుతో ప్రకటించి మినీ మేనిఫెస్టో వివరాల ను రాష్ట్ర ప్రజలకు తెలియజేయడానికి చేపట్టిన చైతన్య రథయాత్ర (బస్సు యాత్ర) కార్యక్రమం ప్రజలను నుంచి విశేష స్పందన వస్తుందని పార్లమెంటు అధ్యక్షులు బిటి నాయుడు పేర్కొన్నారు. సోమవారం నంద్యాల పార్లమెంటు పాణ్యం నియోజకర్గం ఓర్లకల్లు మండల పరిధిలోని ననూ ్నరు,లొద్దిపల్లి, ఉయ్యలవాడ గ్రామాల్లో నిర్వహించడం జరిగిందన్నారు. ఈకార్యక్రమానికి కర్నూలు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అద్యక్షులు ఎమ్మెల్సీ బిటి నాయుడు, నంద్యాల పార్లమెంటు అధ్యక్షులు మల్లెల రాజశేఖర్, మా ంత్రి శివానందరెడ్డి, పాణ్యం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జీ గౌరిచరితారెడ్డి, కోడుమూరు నియోజకవర్గ ఇంచార్జీ అకెపోగు ప్రభాకర్‌లు పాల్గొని కార్య క్రమాన్ని విజయవంతం చేశారు. భవిష్యత్తుకు గ్యారెంటీ పేరుతో చేపట్టిన బస్సుయాత్ర ప్రజల నుంచి విశేషస్పందన వచ్చిందన్నారు.

## కోడుమూరు నుంచి గూడూరుకు వెళ్లే రహదారికి నిర్మాణాలు చేయాలని సిపిఐ నిరసన



**కోడుమూరు, జూలై 10, ప్రభాతవార్త :** ఏళ్ల తరపడి నుంచి గుంతల మయంగా తయారైన కోడుమూరు నుంచి వెళ్లే గూడూరు రహదారికి వెంటనే నిర్మాణాలు చేయాలని కోరుతూ సోమవారం సిపిఐ పార్టీ ఆద్వర్యంలో రోడ్డు దగ్గర నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా నిరసన నుద్దేశించి సిపిఐ నాయకులు రాజు మాట్లాడుతూ గత 30 ఏళ్ల నుంచి గూడూరు రోడ్డు అధ్వాన్నంగా తయారైందన్నారు. ఈ రోడ్డు నిర్మాణాల విషయంపై అనేక సార్లు ఈ నియోజకవర్గం నుంచి ప్రాతినిద్యం వహించే శాసన సభ్యుల దృష్టికి తీసుకుపోయినా ఫలితం లేదన్నారు. కేవలం ఎన్నికల సమయంలో మాత్రమే నేతలు హామీలు ఇస్తున్నారు తప్ప, ఎన్నికల అనంతరం ఈ రోడ్డు గురించి పట్టించుకోవడం మర్చి పోతున్నారన్నారు. అధికార పార్టీ నేతలు కానీ, ఉన్నతాధికారులు కానీ గూడూరు నుంచి పట్టించుకునే నాధుడే కరువయ్యారన్నారు. దీంతో ఈ మార్గాన వెళ్లే వాహనదారులు గుంతల మయంగా మారిన రోడ్ల మీద ప్రతి రోజు గమ్యస్థానాలను చేరుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో సిపిఐ నాయకులు రాముడు,నాగరాజు, నాగయ్య,శేఖర్,మద్దిలేటి, కోటి,దేవేంద్ర,మధు,కిశోర్ తదితరులు పాల్గొన్నారు. కోడుమూరు నుంచి గూడూరుకు వెళ్లే రహదారి నిర్మాణాలు చేపట్టాలని కోరుతూ నిరసన తెలుపుతున్న సిపిఐ నాయకులు బృందం

## పాఠశాలకు తాగునీటి వసతిని కల్పించాలని సబ్‌కలెక్టర్‌కు వినతి



**ఆదోనిటౌన్, జూలై10, ప్రభాత వార్త ;** ఆరేకల్ మహాత్మాగాంధీ జ్యోతిరావుపూలే గురుకుల పాఠ శాలకు తాగునీటి వసతిని కల్పిం చాలని రాయలసీమ అభ్యుదయ విద్యార్థి ఫెడరేషన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు క్రిష్ణ, ఖాజా కోరారు. ఈ మేరకు సోమవారం సబ్‌కలెక్టర్ అభిషేక్‌కుమార్‌ను కలిసి వినతి పత్రం అందజేశా రు. ఈ సందర్బంగా విద్యార్థి సంఘం నాయకులు మాట్లాడుతూ ఆరేకల్ మహాత్మాజ్యోతిరావు పూలే గురుకుల పాఠవాలా, కళాశాలలో తీవ్రమైన తాగునీటి ఎద్దడి నెలకొందన్నారు. గదులు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. పాఠశాలలో సుమారు 1000 మందికి పైగా బాలికలు వివిధ జిల్లాల నుంచి వచ్చి విద్యనభ్యసిస్తున్నారన్నారు. వారికి తాగునీటి, ఇతర సదుపాయాలు కల్పించాలన్నారు. పాఠశాల పక్కనే హైవే రోడ్డు వద్ద వివిధ గ్రామాలకు సరఫరా చేసే తాగునీటి పైపులైన్ ఉందని, ఆ లైన్ ద్వారా కుళాయి కనెక్షన్ ఇవ్వాలన్నారు. స్పందించిన సబ్ కలెక్టర్ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుభాన్, శ్రీనివాసులు, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలను పంపిణీ చేస్తున్న ఎంపీడీఓ సుబ్బరాజు



**కౌతాళం, జూలై10, ప్రభాతవార్త ;** మండలకేంద్రమైన కౌతాళంలోని ఎంపీడీ కార్యాలయానికి హార్టికల్చర్ కార్యక్రమాల కింద తూర్పు గోదావరి జిల్లా కడియం నర్సరీ నుంచి మొక్కలు వచ్చినట్లు ఎంపీ డీఓ సుబ్బరాజు సోమవారం విలేకరులకు తెలిపారు. ఇందులో ఎరిగేరి, కౌతాళం, ఉరుకుంద, హాల్వి, మల్లన్నహట్టి, గోతుల దొడ్డి, పొదలకుంట గ్రామాలకు 6200 కొబ్బరి మొక్కలను, 610 జామూన్ మొక్కలను 65 మంది రైతులకు పంపిణీ చేసినట్లు చెప్పారు. వీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అదనపు కార్యక్రమ అధికారి జుబీర్‌అహ్మద్, ఇంజనీరింగ్ కన్సల్టెంట్ రఫీ, ఆయా గ్రామాల టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, రైతులు పాల్గొన్నారు.

## రాజగోపురం పనుల పరిశీలన



**గడివేముల, జూలై10, ప్రభాతవార్త ;** మండలంలోని గడిగరేవుల గ్రామ సమీపాన గల భోగేశ్వరంలో వెలిసిన శ్రీ దుర్గా భోగేశ్వరస్వామి దేవస్థానంలో నిర్మాణంలో ఉన్న రాజగోపురం పనులను సోమవారం నాడు ఆలయ ఈఓ చంద్రశేఖర్‌రెడ్డి, చైర్మన్ సునీల్‌కుమార్‌రెడ్డి, ధర్మకర్తల మండలి పరిశీలించారు. ఈ సందర్బంగా రూ.71 లక్షలతో నిర్మిస్తున్న నూతన ఆలయ ప్రాకారం, నూతన రాజగోపురం నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు శ్యాసుందర్‌శర్మ, ఆలయ ధర్మకర్తలు, ఆలయ సిబ్బంది రమణ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తూరులో ఉమ్మడి జిల్లా డిఐజి సతీమణి ప్రత్యేక పూజలు



**పాణ్యం, జూలై 10, ప్రభాతవార్త:** ప్రముఖ పుణ్యక్షేత్రమై శ్రీవల్లి సుబ్రమణేశ్వరస్వామి ఆలయంలో సోమవారం ఉమ్మడి జిల్లా డిఐజి సతీమణి సుస్మాజట్టి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు నారాయణస్వామి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వామివారి పటాన్ని వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈకార్యక్రమంలో పూజారి రోహిత్ శర్మ, సిబ్బంది సుబ్బకృష్ణ, నాగేశ్వర్‌రావు, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## దత్తపుత్రుడు నోటిని అదుపులో పెట్టుకోవాలి



**నందవరం, జూలై 10, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ దత్తపుత్రుడు నోటిని అదుపులో పెట్టుకోవాలని నందవరం మండల వాలంటీర్లు, జే సి ఎస్ మండల కన్వీనర్ చాంద్‌బాషా పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రమైన నందవరం స్థానిక బస్సు ప్రాంగణం నుండి పోలీస్‌స్టేషన్ వరకు దత్తపుత్రుడు డౌన్ డౌన్ అంటూ వాలంటీర్లు ర్యాలీ నిర్వహించారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో దత్తపుత్రుడిపై కేసు నమోదు చేయాలని ఫిర్యాదు పత్రం అందజేశారు. ఈసందర ్భంగా వారు మాట్లాడుతూ వాలంటీర్ వ్యవస్థపై పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యాలకు తక్షణమే ఆయనపై చర్యలు తీసుకోవాలని వాలంటీర్లు డిమాండ్ చేశారు. వాలంటరీ వ్యవస్థపై తను ఇష్టానుసారంగా మాట్లాడడం సరికాదని ఖబర్దార్ పవన్ కళ్యాణ్ జాగ్రత్త అని వాలంటీర్లు హెచ్చరించారు. ప్రతి కుటుంబం దగ్గరికి వెళ్లి కన్నా కొడుకుల్లా, కూతుళ్ళ ప్రజలకు సేవలు చేస్తున్నామన్నారు. పవన్ కళ్యాణ్ తక్షణమే వాలంటీర్లకు క్షమాపణ చెప్పాలని వారు మండిపడ్డారు. ఈకార్యక్రమంలో మండల అధికార ప్రతినిధి వెంకటేష్, నందవరం సచివాలయ కన్వీనర్ మీసాల సంపత్ గౌడ్ వివిధ గ్రామాల నుంచి వాలంటీర్ల పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పవన్‌కళ్యాణ్ వాలంటరీలకు క్షమాపణ చెప్పాలి



**హొళగుంద,జూలై10,ప్రభాతవార్త:** జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ వాలంటరీలకు క్షమాపణ చెప్పాలని జెసిఎస్ మండల ఇంచార్జ్ మల్లికార్జున,వైస్ ఎంపిపి తనయుడు కెంచప్ప,వైసిపి యువ నాయకులు రహంతుల్లాలు అన్నారు. సోమవారం వారు విలేకర్లతో మాట్లాడుతూ ఏలూరు పట్టణం నందు నిర్వహించి వారాహి యాత్రలో వాలంటరీలు సంఘ విద్రోహ శక్తులని పవన్‌కళ్యాణ్ వ్యాఖ్యానించడాన్ని వారు తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. చంద్రబాబు దత్తపుత్రుడుగా ప్యాకేజీ స్టార్ పవన్ కళ్యాణ్ అని అన్నారు. వైకాపా అధికారంలో వచ్చినప్పటి నుండి ప్రజలకు క్షేత్రస్థాయిలో సేవలందిస్తున్న ఏకైక వ్యవస్థ వాలంటరీ వ్యవస్థ అన్నారు. ఇలాంటి వ్యవస్థను సంఘవిద్రోహ శక్తులు అనడం చాలా భాదాకరమన్నారు. అలాగే కరోనా సమయంలో వాలంటరీలు ప్రాణాలు పణంగా పెట్టి రాష్ట్ర ప్రజలకు సేవలందించారన్నారు. కరోనా మరణాలు సైతం లెక్కచేయకుండ దేశవ్యాప్తంగా సేవలు నిలుపుకోవడం జరిగిందన్నారు. నేడు జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ వాలంటరీలు అమ్మాయిల వివరాలు,వితంతువుల వివరాలు,యువకుల వివరాలు సంఘ విద్రోహ శక్తులకు ఇస్తున్నారని వ్యాఖ్యానించడం సరైంది కాదన్నారు. పవన్‌కళ్యాణ్ వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## కొత్తపల్లి గ్రంథాలయ అధికారిగా శ్రీనివాసరెడ్డి



**కొత్తపల్లి, జూలై10 ,ప్రభాతవార్త ;** కొత్తపల్లి గ్రంథాలయ అధికారిగా శ్రీనివాసరెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు.పాములపాడు గ్రంథాలయ అధికారిగా విధులు నిర్వహిస్తూ బదిలీపై కొత్తపల్లి గ్రంథాలయ అధికారిగా వచ్చినట్లు ఆయన తెలిపారు.ఇక్కడ పనిచేస్తున్న గ్రంథాలయ అధికారి కౌసల్య నన్నూరు గ్రంథాలయ అధికారిగా బదిలీపై వెళ్లినట్లు ఆయన తెలిపారు.

## పేదల సంక్షేమమే జగనన్న ప్రభుత్వ ధ్యేయం - ఎంపిపి బుగ్గన నాగభూషణంరెడ్డి



**బేతంచెర్ల, జూలై10,ప్రభాతవార్త:** రాష్ట్రంలో పేద ప్రజల సంక్షేమ మే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన కొనసాగుతుందని ఎంపిపి బుగ్గన నాగభూషణ ంరెడ్డి,నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్ చలంరెడ్డిలు అన్నారు. సోమవారం పట్టణంలోని దుర్గా పేటలోని 4వ సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు.జగనన్న సురక్ష ద్వారా అందించే 11 వివిధ ప్రభుత్వ ధృవీకరణ పత్రాలను అవసరమైన లబ్దిదారులకు ఉచితంగా అందజేయడం జరిగింది.రాష్ట్రంలో వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజల ఇంటి ముంగిటకే పాలకులు,ప్రభుత్వ యంత్రాంగం వచ్చి సేవలను అందించడం జరుగుతుందని వారన్నారు.అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ప్రభుత్వంగా పేరొందిందన్నారు.దీనిని ప్రతిఒక్కరు గుర్తించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు,స్థానిక ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు,అధికారులు,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అర్హత కల్గిన ప్రతి ఒక్కరికి సంక్షేమపథకాలు అందిస్తున్నాం



**క్రిష్ణగిరి, జులై10, ప్రభాతవార్త :** అర్హత కల్గిన ప్రతి ఒక్కరికి సంక్షేమపథకాలు అందిస్తున్నామని పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి అన్నారు. మండలంలోని కటారుకొండ గ్రామంలో సోమవారం క్రిష్ణగిరి ఎంపిపి కంగాట వెంకటరామిరెడ్డి, మండల అధికారులు, వైకాపా నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆమె గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామంలోని ప్రతి గడపకు తిరుగుతూ ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను ఎమ్మెల్యే శ్రీదేవి వివరించి, లబ్ధిదారులకు పత్రాలను అందించారు. వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి నేటి వరకు కులం, మతం, పార్టీలు చూడకుండా వారి అర్హత ప్రకారం సంక్షేమ పథకాలను వాలంటీర్ల ద్వారా వారి ఇంటి ముంగిటకు చేరవేస్తున్నామన్నారు. జగనన్న ప్రభుత్వం పేదప్రజల పక్షపాతి అన్నారు. ఈ కార్యక్రమంలో క్రిష్ణగిరి ఎంపిపి కంగాటి వెంకటరామిరెడ్డి, సొసైటీ అధ్యక్షులు కంబాలపాడు బ్రహ్మానందరెడ్డి, పత్తికొండ వ్యవసాయ మార్కెట కమిటీ వైఎస్ ఛైర్మెన్ మాధవరావు, నాయకులు జయరాంరెడ్డి, మండల అధికారులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## పెద్ద చెరువుపై హైకోర్టులో ఉన్న స్టే ఆర్డర్ రద్దు : సబ్ కలెక్టర్



**ఆదోని రూరల్, జూన్ 10, ప్రభాతవార్త :** పాండవగల్లు పెద్దచెరువుపై హైకోర్టులో ఉన్న స్టే ఆర్డర్ రద్దు అయ్యిందని సబ్ కలెక్టర్ అభిషేక్‌కుమార్ తెలిపారు. పాండవగల్లు గ్రామంలో ఉన్న ప్రభుత్వ పెద్ద చెరువు గత కొన్ని సంవత్సరాలుగా ఆక్రమానికి గురైందని ఆదోని డివిజన్ కోర్టు, జిల్లా కోర్టు తీర్పులను సవాల్ చేస్తూ అక్రమ భూస్వామి హైకోర్టులో కేసు వేయడంతో పాటు తనకు అనుకూలంగా తెచ్చుకున్న స్టే ఆర్డర్‌ను రద్దు చేయడం జరిగిందని సోమవారం స్పందన కార్యక్రమంలో సబ్ కలెక్టర్ అభిషేక్‌కుమార్ తెలియజేశారు. డబ్ల్యూపి 22844/2013కేసు కూడా వేగవంతానికి కృషి చేస్తామని తెలిపారు. అనంతరం పెద్దచెరువు సాధన కమిటీ కన్వీనర్ తాహెర్‌వలి, వెంకటేష్‌లు మాట్లాడుతూ ఇది పాండవగల్లు గ్రామ ప్రజలందరి పోరాట ఫలితమేనన్నారు. ప్రభుత్వ చెరువు స్వాధీనం చేసుకునేంతవరకు మా పోరాటం ఆగదని మరింత ఉధృతం చేస్తామన్నారు. ఆదోని తహశీల్దార్ కార్యాలయంలో మా చెరువు సమస్యపై పెద్దగా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అక్రమ భూస్వామికి వత్తాసు పలకటం మాని ప్రజలవైపు నిలబడాలని వారు కోరారు. ప్రభుత్వ, ప్రజా ప్రతినిధులు వెంటనే స్పందించి సాగును ఆపాలని లేనిపక్షంలో అడ్డుకుని తీరుతామని తర్వాత జరిగే పరిణామాలకు ప్రభుత్వం, అధికారులు పూర్తిగా భాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు.

## కుటుంబ నియంత్రణ పాటించండి - జిల్లా కలెక్టర్ డాక్టర్ జి సృజన



**కర్నూలు, జులై 10, ప్రభాతవార్త :** కుటుంబ నియంత్రణ పద్ధతులను పాటించాలని కలెక్టర్ డాక్టర్. జి. సృజన సూచించారు. సోమవారం కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమంలో ప్రపంచ జనాభా దినోత్సవం కు సంబంధించిన పోస్టర్ ను జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. సృజన, జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, జిల్లా వైద్య శాఖ అధికారి రామ గిడ్డయ్య లతో కలసి ఆవిష్కరించారు. అనంతరం కుటుంబ నియంత్రణ పాటించిన కుటుంబాలకు లక్కీ డిప్‌ను జిల్లా కలెక్టర్ జి. సృజన, జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, తీశారు.. లక్కీ డిప్ లో గెలుపొందిన వారి పేర్లను కలెక్టర్ చదివి వినిపించారు. కలెక్టర్ మాట్లాడుతూ జనాభాను నియంత్రించడంలో ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. కుటుంబాలు పరిమితంగా ఉన్నప్పుడే కుటుంబం ఆర్థికంగా ముందంజ వేసేందుకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. లక్కీ డిప్ లో గెలుపొందిన దేవనకొండ మండలం వెంకటాపురం గ్రామ నివాసులు హిమబిందు- నాగరాజు దంపతులు, కోసిగి మండల కేంద్ర నివాసితులు డి మంగమ్మ - డి తిమ్మారెడ్డి దంపతులు, బేతంచెర్ల మండల కేంద్ర నివాసితులు షేక్ షాబి,- హుస్సేన్ అప్ప పదంపతులు, ఎమ్మిగనూరు మండల నివాసితులు మహేశ్వరి -నరేష్ కుమార్ దంపతులు, ఎంపికయ్యారని, ఎంపికైన కుటుంబాలకు నగదు ప్రోత్సాహక బహుమతి డి ఎం అండ్ హెచ్ ఓ ద్వారా అందజేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ రామ గిడ్డయ్య, జిల్లా అధికారులు పాల్గొన్నారు

## దువ్వూరుకు కల్లూరు సబ్‌రిజిస్ట్రార్

**స్టాంప్ డ్యూటీ తగ్గింపు వ్యవహారంలో ఇద్దరిపై వేటు**

**కర్నూలు, జులై 10, ప్రభాతవార్త :** కల్లూరు జబ్ రిజిస్ట్రార్‌గు ఉన్న చైతన్య రాయులును దువ్వూరుకు డిప్యూట్ చేస్తూ స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ విభాగంమ డీఐజీ పీజీఎస్ కళ్యాణి సోమవారం ఆదేశాలిచ్చారు. ఆయన కర్నూలు రిజిస్ట్రార్ కార్యాలయంలో జాయింట్ సబ్ రిజిస్ట్రార్‌గా ఉన్న సమయంలో ఒక రిజిస్ట్రేషన్‌కు సంబంధించి చలానా తక్కువగా కట్టించినట్లు ఫిర్యాదు ఉంది. ఆ విషయంలో చైతన్యరాయలుతో పాటు అక్కడి సీనియర్ అసిస్టెంట్ గోపాల్‌లకు సంబంధం ఉన్నట్లు అధికారులు విచారణలో తేల్చారు. ఆ మేరకు వారిరువురిపై చర్యలు తీసుకున్నారు. చైతన్యరాయలును కడప జిల్లా దువ్వూరు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంకు, గోపాల్‌ను పాణ్యం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంకు డిప్యుటేషన్‌పై పంపుతూ డిఐజీ ఆదేశాలు జారీ చేశారు.

## దళిత కుటుంబంపై ఎంపీ మేనల్లుడు దాడి





**నంద్యాల, జులై 10, ప్రభాతవార్త ప్రతినిధి:** పార్లమెంటు పరిధిలో 14 లక్షల ఓటర్లకు ప్రాతినిధ్యం వహిస్తున్న సాక్షాత్తు నంద్యాల పార్లమెంటు సభ్యుడు పోచా బ్రహ్మానందరెడ్డి మేనల్లుడు అయిన రవికుమార్‌రెడ్డి అతని అనుచరులు దళిత కుటుంబంపై దాడిచేసి కులం పేరుతో దూషించడమే కాకుండా వారికి జీవనాధారమైన మొక్కజొన్న పంటను ట్రాక్టర్‌తో దున్నివేసిన సంఘటన పార్లమెంటు పరిధిలోని వెంకటేశ్వరపురంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్లితే నంద్యాల మండలం వెంకటేశ్వరపురం గ్రామంలో ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డికి సంబంధించిన పొలం 5.75 ఎకరాలను గత మూడు నాలుగు సంవత్సరాల నుంచి అదే గ్రామానికి చెందిన దళిత దంపతులు శేషన్న, అకాలమ్మలు కౌలుకు తీసుకొని సాగుచేసుకుంటూ జీవిస్తున్నారు. ఏటా కౌలు రూ.2 లక్షలతో వారు ఏంపీ పొలంను సాగుచేసుకుంటున్నారు. గత ఏడాదికి సంబంధించిన కౌలు మొత్తం చెల్లించారు. ఈఏడాది రూ.2 లక్షల కౌలుకు గాను ముందుగా రూ.50 వేలు చెల్లించి పంటను సాగుచేస్తున్నారు. అయితే ఏమి జరిగిందో తెలియదు గానీ ఉన్నట్టు ఉండి ఎంపీ మేనల్లుడు అతని అనుచరులు శేషన్న, అంకాలమ్మ సాగుచేసిన మొక్కజొన్న పంటను ట్రాక్టర్‌తో దున్నడానికి సిద్ధమయ్యారు. వారి యత్నాని అడ్డుకోవడానికి ప్రయత్నించిన దళిత దంపతులపై దాడిచేసి గాయపరచడం జరిగింది. అలాగే కులం పేరుతో దూషిస్తు మొక్కజొన్న పైరును మొత్తం దున్నివేశారు. ఈవిషయాన్ని దళిత దంపతులు నంద్యాల పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరిగింది. అనంతరం ప్రభుత్వాసుపత్రిలో వైద్యపరీక్షలు చేయించుకున్నారు. ఈసందర్భంగా అంకాలమ్మ మాట్లాడుతూ బ్రహ్మానందరెడ్డి మేనల్లుడు మాపై అనవసరంగా దాడిచేసి గాయపరచడమే కాకుండా కులం పేరుతో దూషిస్తు మీ ఇష్టం వచ్చినవారికి చెప్పుకొండని దాడిచేశారని ఆమె చెప్పారు.

## ఏడు కొండలస్వామి వారి దయతో నా కుమారుడు పున:ర్జన్మను పొందాడు...

- గత జూన్ 22వ తేదీన తిరుమలలో ఆదోని బాలుడిపై చిరుతదాడి
- టీటీడీ ఆధ్వర్యంలో బాలుడికి చికిత్స
- తిరుపతి పద్మావతి చిల్డ్రన్స్ ఆస్పత్రి నుంచి బాలుడు డిశ్చార్జి
- రూ.లక్ష ఖర్చు టీటీడీనే భరించింది ; బాలుడి తల్లిదండ్రులు



**ఆదోనిటౌన్, జులై10, ప్రభాతవార్త ;** అకిలాండకోటి బ్రహ్మాండనాయక ఏడు కొండల వెంకటరమణస్వామి వారి దయతో మూడేళ్ల వయస్సు గల నా కుమారుడు కౌశిక్‌నాయక్ చిరుతపులి నుంచి మృత్యుంజయుడిగా బయటపడి పున:ర్జన్మ పొందాడని బాలుడి తల్లిదండ్రులు శిరీష, కొండానాయక్‌లు తెలిపారు. ఈ మేరకు సోమవారం వారు విలేకరులతో మాట్లాడుతూ గత జూన్ నెల 22వ తేదీన కుటుంబ సభ్యులతో తిరుమల తిరుపతి వెంకటేశ్వరస్వామి వారిని దర్శించుకునేందుకు వెళ్లినట్లు చెప్పారు. తిరుపతిలో దిగి అలిపిరి మెట్ల మార్గంలో నడుచుకుంటూ వెళ్తుండగా హఠాత్తుగా చిరుతపులి తమ కుమారుడి గొంతు వద్ద పట్టుకొని కొంతదూరం తీసుకెళ్లిందన్నారు. వెంటనే తమతో పాటు తోటి భక్తులు కేకలు వేస్తూ సెల్‌ఫోన్ లైట్ల సాయంతో అడవిలో వెతకగా ఎక్కడా కనిపించలేదన్నారు. అక్కడే ఉన్న టీటీడీ సెక్యూరిటీ వారు కూడా వెతికారని, అయితే మరికొంత దూరంలో కేకలకు భయపడి చిరుతపులి తమ కుమారుడిని వదిలి వెళ్లిపోయిందని చెప్పారు. అరగంట సేపు వెతికినా కూడా తమ కుమారుడు దొరకలేదని కొంతదూరంలో ఏడుపు వినిపించిందని, అయితే చిరుతపులి వదిలిపెట్టిన స్థలం నుంచి చీకటిలో తమ కుమారుడు ఏడ్చుకుంటూ రాళ్లు, రప్పలను లెక్కజేయకుండా నడుచుకుంటూ తమ దగ్గరకు వచ్చాడని, వెంటనే టీటీడీ వారికి సంబంధించిన సెక్యూరిటీ వారు తిరుపతిలోని పద్మావతి చిల్డ్రన్స్ ఆస్పత్రికి తరలించి చికిత్స చేయించారని చెప్పారు. వెంకటేశ్వరస్వామి తమ కుమారుడిపై దయ ఉండడం వల్ల తమ కుమారుడు మృత్యుంజయుడిగా పున:ర్జన్మ పొందాడని, ఆ స్వామి అక్కడ కొలువై ఉన్నాడని తెలిపారు. 18 రోజులపాటు టీటీడీవారు తమను ఇబ్బంది పెట్టకుండా చాలా జాగ్రత్తగా తమ కుమారుడిని చూసుకొని చికిత్స చేయించారన్నారు. గత శుక్రవారం డిశ్చార్జి అయిన వెంటనే తమను, తమ కుటుంబ సభ్యులను తిరుమలకు ప్రత్యేక వాహనంలో తీసుకెళ్లి ప్రత్యేకంగా స్వామివారి దర్శనాన్ని కల్పించారని సంతోషం వ్యక్తం చేశారు. అంతేగాకుండా ప్రత్యేక వాహనంలో తిరుమల నుంచి తిరుపతి రైల్వేస్టేషన్ వరకు తరలించేలా ఏర్పాటు చేశారన్నారు. టీటీడీ వారికి, ఛైర్మన్ వై.వి.సుబ్బారెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. టీటీడీ వారు తమ బాలుడికి చికిత్స కోసం దాదాపు రూ.లక్ష పైనే ఖర్చు చేశారని వివరించారు.

### నిబంధనల పేరుతో అర్హులకు అందని

## ప్రభుత్వ సంక్షేమ పథకాలు

### - మాజీ ఎమ్మెల్యే బీసీ



**బనగానపల్లెరూరల్, జులై10, ప్రభాతవార్త:** వైసీపీ ప్రభుత్వం వివిధ రకాల నిబంధనల పేరుతో అర్హులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందకుండా చేస్తుందని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి ఆరోపించారు. సోమవారం పాణ్యం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే గౌరు చరిత ఆధ్వర్యంలో నన్నూరు గ్రామంలో నిర్వహించిన భవిష్యత్ గ్యారెంటీ జనచైతన్య రథయాత్రలో బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బీసీ మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రలో అమ్మఒడి ఇద్దరు పిల్లలకు ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తరువాత ఒక్కరికే మాత్రమే ఇస్తున్నారని అది కూడా రూ.15వేల నుంచి రూ.13వేలకు తగ్గించారని అలాగే రాష్ట్ర ప్రభుత్వం మాత్రమే అర్హులైన ప్రతి రైతుకు రైతుభరోసా కింద రూ.12500లు ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తరువాత కేంద్ర ప్రభుత్వ పథకాన్ని కలుపుకుని ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వమే అంతా ఇస్తుందని రైతులను మోసం చేస్తున్నారని ఆయన తెలిపారు. అదే విధంగా పంటనష్టపోయిన రైతులకు ఇన్‌ఫుట్ సబ్సిడీ కొందరు రైతులకు మాత్రమే అందుతుందన్నారు. అదే విధంగా నాడు నిరుద్యోగ యువతకు ప్రతి జనవరిలో జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తరువాత జాబ్‌లెస్ క్యాలెండర్‌గా మార్చారని ఆయన అన్నారు. అలాగే గత టీడీపీ ప్రభుత్వం నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇచ్చేవారని ఇప్పుడు వైసీపీ ప్రభుత్వం నిరుద్యోగభృతిని నిలిపివేసిందన్నారు. నాడు టీడీపీ ప్రభుత్వంలో విద్యుత్ బిల్లులు తక్కువ వచ్చేవని కాని నేడు విద్యుత్ బిల్లులు పెరగడంతో పేద, సామాన్య, మధ్యతరగతి ప్రజలు వాటిని చెల్లించలేకపోతున్నారని ఆయన అన్నారు. అలాగే ఆర్టీసీ చార్జీలు కూడా ఈ ప్రభుత్వంలో నాలుగైదుసార్లు పెంచారని దీంతో పేద, సామాన్య ప్రజలు ఆర్టీసీ చార్జీలను చూసి ప్రయాణాలు చేయాలంటేనే భయపడిపోతున్నారని ఆయన అన్నారు. దేశంలో మన రాష్ట్రానికే రాజధాని లేకుండా చేసిన ఘనత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. టీడీపీ ప్రభుత్వంలో అమలు చేసిన పథకాలనే నేడు ఈ ప్రభుత్వం పేర్లు మార్చి అమలు చేస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా టీడీపీ అధ్యక్షులు మల్లెల రాజశేఖర్ గౌడ్, పొలిట్‌బ్యూరో సభ్యులు, మాజీ ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులకు హామీ ఇచ్చిన ఆర్డీఓ దాసు...



**మిడుతూరు, జులై10, ప్రభాతవార్త ;** మండలంలోని జలకనూరు గ్రామ పరిధిలోని పొలిమేరలో నెలకొన్న పొలం సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆత్మకూరు ఆర్డీఓ దాసు రైతఉలలకు హామీ ఇచ్చారు. సోమవారం జలకనూరు గ్రామ పరిధిలోని పొలం యజమానులైన వెంకటేశ్వర్లు, వలీలతో పాటు మరికొందరు రైతులులు ఆత్మకూరు కార్యాలయంలోని ఆర్డీఓను కలిసి తమ సమస్యలను వివరించారు. దీంతో గ్రామ వీఆర్వో రమణారెడ్డిని వెంటనే పిలిచి సంబంధిత రైతుల రికార్డులను పరిశీలించి, ఫీల్డ్‌లోకి పోయి విచారించి వెంటనే సంబంధిత నివేదికను తనకు అందజేయాలని ఆర్డీఓ ఆదేశించారు. రైతులకు మన పరిధిలో పరిష్కారమయ్యే పనులు చేయాల్సిన బాధ్యత మనపై ఉందని, అలాగాకుండా కార్యాలయింం చుట్టూ తిప్పుకోవడం పద్ధతి కాదన్నారు. వారంలోగా ఆయా రైతుల సమస్య పరిష్కారానికి కృషి చేయాలని ఆర్డీఓ వీఆర్వోకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏవో సిరాజ్జుదన్, గుండస్వామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బస్సు యాత్రను విజయవంతం చేయండి



**బేతంచెర్ల, జులై10, ప్రభాతవార్త:** రాష్ట్ర భవిష్యత్ కోసం టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సూపర్‌సిక్స్ పేరుతో విడుదల చేసిన మిని మేనిఫెస్టో ప్రచారంలో భాగంగా ఈనెల 13వ తేదిన మండలానికి రానున్న బస్సు యాత్రను జయప్రదం చేయాలని డోన్ నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం సుబ్బారెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక టీడీపీ కార్యాలయం నందు టీడీపీ మండల కన్వీనర్ యల్ల నాగయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్షావలి చౌదరిల అధ్యక్షతన నాయకులు, కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ధర్మవరం సుబ్బారెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ బాధ్యతలు చేపట్టిన నాటి నుండి పార్టీ ఆదేశించిన ప్రతి కార్యక్రమాన్ని వందశాతం విజయవంతం చేయడంలో నాయకులు, కార్యకర్తలు ఎంతోగానో సహకరించారని బస్సు యాత్రను కూడా కనీసం వెయ్యి ద్విచక్రవాహనాల ర్యాలీతో విజయవంతం చేయాలని కోరారు. అనంతరం మంత్రి బుగ్గన కార్యకర్తలు, నాయకులను ఎన్నో ఇబ్బందులకు గురిచేస్తున్నారని రాబోవు కాలంలో తగిన మూల్యం చెల్లించుకోకతప్పదన్న విషయాన్ని వైసీపీ నాయకులు, కార్యకర్తలు గుర్తించాలని ఆయన హెచ్చరించారు. అలాగే టీడీపీ కోసం ఎన్నో ఏళ్లుగా పనిచేసి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కార్యకర్త వెంకటస్వామి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన పార్టీ శ్రేణులకు కృతజ్ఞతలు తెలుపుతూ తన వంతు రూ.30వేలు ఆర్థిక సహాయాన్ని అందజేయనున్నట్లు ఆయన ప్రకటించారు. పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్షావలి చౌదరి మాట్లాడుతూ కార్యకర్తలకు, నాయకులకు సుబ్బారెడ్డి అన్ని వేళలా అండదండగా ఉంటడాన్న విషయం వెంకటస్వామి చికిత్స సమయంలో ఆయన తీసుకున్న చొరవనే నిదర్శనమని అన్నారు. వెంకటస్వామి కుటుంబానికి పార్టీ అన్ని రకాలుగా అండగా ఉంటుందని ఆయన భరోసానిచ్చారు. ఈ సమావేశంలో టీడీపీ యువనాయకుడు ధర్మవరం గౌతమ్ కుమార్‌రెడ్డి, నియోజకవర్గ బీసీసెల్ అధ్యక్షుడు మల్లికార్జున, రాష్ట్ర కార్యదర్శి వలచల రామకృష్ణ, ఎస్టీసెల్ ప్రధాన కార్యదర్శి రవీంద్రనాయక్, తిరుమలేశ్ చౌదరి, సర్పంచ్‌లు శ్రీనివాసయాదవ్, నాగరాజు, పట్టణ సమన్వయ కమిటీ అధ్యక్షుడు ఉన్నం సుధాకర్, కౌన్సిలర్లు రామగోపాల్, వివిధ గ్రామాల నుంచి వచ్చిన పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాలంటీర్లు బాధ్యతతో పనిచేయాలి..

:-సచివాలయాన్ని సందర్శించిన ఎంఎల్ఎ బాలనాగిరెడ్డి..



**కోసిగి, జులై 10, ప్రభాతవార్త :** వాలంటీర్లు బాధ్యతతో పనిచేసి ప్రజల్లో మంచి పేరు తెచ్చుకోవాలని ఎంఎల్ఎ బాలనాగిరెడ్డి వాలంటర్లీకు సూచించారు.. సోమవారం కోసిగి మండలంలోని జంపాపురం గ్రామ సచివాలయాన్ని ఎంఎల్ఎ బాలనాగిరెడ్డి సందర్శించారు.. ఎంపీడీవో రాజేంద్రప్రసాద్ సమక్షంలో ఏర్పాటు చేసిన వాలంటీర్ల సమావేశంలో ఎంఎల్ఎ బాలనాగిరెడ్డి మాట్లాడుతూ ప్రజలకు సేవ చేసే మహాభాగ్యం వాలంటీర్లకు దక్కిందన్నారు.. ఈ అవకాశాన్ని వాలంటీర్లు సద్వినియోగం చేసుకుని అర్హులకు ప్రభుత్వం ద్వారా సంక్షేమ పథకాలను అందే విధంగా కృషి చేయాలన్నారు.. దేశంలో ఎక్కడా లేని విధంగా వాలంటీరీ వ్యవస్థను ప్రవేశపెట్టి ప్రతి 50 కుటుంబాలకు ఒక వాలంటీర్‌ను నియమించారని తెలిపారు.. ప్రభుత్వ పనుల నిమిత్తం ప్రజలు మండల కార్యాలయాలకు, గ్రామ పంచాయతీలకు వెళ్లి సమయాన్ని వృధా చేసుకోకుండా సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసారని తెలిపారు.. సచివాలయాలకు వాలంటీర్లను అనుసంధానం చేసి తద్వారా ప్రజలకు మేలు జరిగే విధంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు.. వాలంటీర్లు బాధ్యతగా పనిచేసి తమకు కేటాయించిన కుటుంబాల పట్ల సేవా భావంతో పనిచేయాలని ఎంఎల్ఎ ఆదేశించారు.. అనంతరం సచివాలయ రిజిష్టర్‌లలో సంతకం చేసారు.. అర్హులై ఉండి సంక్షేమ పథకాలకు దరఖాస్తులు చేసుకునేందుకు సచివాలయానికి వచ్చిన వారి పట్ల మర్యాదగా ప్రవర్తించి వారికి సరైన సమాధానం చెప్పి పంపాలన్నారు. విధుల పట్ల ఇలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు ఉంటాయని హెచ్చరించారు.. ఈ సమావేశంలో మండల కన్వీనర్ బెట్టన్నగౌడ్, ఆవుల శ్రీనివాసరెడ్డి, నాడిగేని నరసింహులు, మాణిక్యరాజు, నాడిగేని నాగరాజు, జగదీష్‌స్వామి, సచివాయాల సిబ్బంది, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు..

## చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

### :- ఆలూరు తెదేపా మాజీ ఇంచార్జ్ వీరభద్రగౌడ్



**ఆలూరు, జూన్ 10, ప్రభాతవార్త :** తెదేపా అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని ఆలూరు తెదేపా మాజీ ఇంచార్జ్ వీరభద్రగౌడ్ అన్నారు. సోమవారం పట్టణంలోని శ్రీ వాసవి కళ్యాణ మండపంలో వీరభద్రగౌడ్ జన్మదిన వేడుకలను తెదేపా నాయకులు, కార్యకర్తల మధ్య ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఆలూరు తెదేపా మాజీ ఇంచార్జ్ వైకుంఠం మల్లికార్జునచౌదరి, తెదేపా సీనియర్ నాయకులు దేవేంద్రప్పలు ముఖ్యఅతిథులుగా హాజరై జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అలాగే హొళగుంద తెదేపా సీనియర్ నాయకులు గోవిందుగౌడ్, మాజీ మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ పంపాపతి, సీనియర్ నాయకులు హువ్వలూరు కాడప్ప, జంపాపురం బసవరాజు, జేరుబండి ఆంజనేయులు వీరభద్రగౌడ్‌ను శాలువా, పూలమాలతో సన్మానించారు. అనంతరం కేక్‌కట్ చేసి తినిపించారు. ఈ సందర్భంగా వీరభద్రగౌడ్ మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గంలోని 6మండలాల్లోని గ్రామ, గ్రామాల నుండి తనపై ఎంతో ప్రేమతో వచ్చి తనకు శుభాకాంక్షలు తెలిపిన వారందరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 6మండలాల నుండి తెదేపా నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆస్పరి కానిస్టేబుల్ సస్పెన్షన్



**కర్నూలు, జులై 10, ప్రభాతవార్త :** దొంగనోట్లు ఇస్తామని చెప్పి మోసం చేసిన కానిస్టేబుల్ పి. విజయ్ కుమార్ (పి.సి నెంబర్ 2910) ను సోమవారం జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ సస్పెన్షన్ చేశారు. ఆస్పరి పోలీసుస్టేషన్ లో 2020 నుండి విధులు నిర్వహిస్తున్న 2009 బ్యాచ్ కు చెందిన కానిస్టేబుల్ విజయ్ నేరస్తులతో జతకట్టాడు. ఇద్దరు పాత నేరస్తులతో కలిసి దొంగనోట్ల మార్పిడి చేస్తానంటూ అమాయకులను మోసం చేసి వారి నుంచి పెద్ద మొత్తాలలో డబ్బు తీసుకున్నాడు. ఆ విషయంపై .ఆస్పరి పోలీసు స్టేషన్‌లో క్రైమ్ నెంబర్ 83 / 2023 క్రింద కేసు నమోదు చేశారు. ఆస్పరి మండలం, కారు మంచి గ్రామంలో జోగి ఆంజనేయ అనే వ్యక్తికి రూ.లక్షకు రూ.3 లక్షల దొంగ నోట్లు ఇస్తామని రూ.4 లక్షల 80 వేలు తీసుకున్నాడు. దొంగనోట్ల ఇవ్వలేదు. తీసుకున్న డబ్బులు తిరిగి ఇవ్వలేదు. అదే విధంగా మరికొందరి వద్ద కూడా తీసుకున్నట్లు ప్రాథమిక విచారణలో తేలింది. ఆదోని డిఎస్పీ శివనారాయణ స్వామి పర్యవేక్షణాధికారిగా, ఆలూరు సిఐ వెంకటేశ్వర్లు దర్యాప్తు అధికారిగా విచారణ చేస్తున్నారు. కానిస్టేబుల్ విజయ్ కుమార్ ఇతరుల నుండి కూడా ఏమైనా డబ్బులు తీసుకున్నాడా , ఇతనితో పాటు ఇద్దరు తెలియని వ్యక్తులు కూడా ఉన్నారని అనుమానాలున్నాయి. వాట్సప్ లు చూసి, సోషల్ మిడియాలో వచ్చే అనవసరమైన ప్రకటనలు చూసి ప్రజలు నమ్మి మోసపోవద్దని పోలీసు అధికారులు తెలిపారు.

## చిన్నారి విద్యార్థుల అక్రనందనాలు....



**నంద్యాల విద్య, జులై 10, ప్రభాతవార్త:** నంద్యాల పట్టణంలో వున్న మదరసా దారుల్ అమన్ విద్యార్థులు వారి తల్లిదండ్రులు కలిసి సోమవారం జిల్లా కలెక్టరు కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. గత నెల రోజులుగా పట్టణంలోని బాలాజీ కాంప్లెక్స్ పరిధిలో ఉన్న మదరసాలో కొన్ని సంఘటనలు చోటుచేసుకున్నాయి. ప్రభుత్వం వక్ఫ్‌బోర్డు స్థలంలో ఉన్న పాఠశాలను దారుల్‌కు అప్పగించింది. చదువును బోధించిన గురువులు తిరిగి మాకు కావాలని విద్యార్థులు వారి తల్లిదండ్రులు డిమాండ్ చేశారు. అక్కడ ఉన్న నిర్వాహకులను అడిగితే మేం పెట్టిన గురువులు ఉంటారు లేకపోతే మీ ఇష్టమని చెప్పడం పద్ధతి కాదని అరోపించారు. మా చదువులు పూర్తి అయ్యేంతవరకు మా గురువులను మాకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టరు చొరవతీసుకొని తక్షణమే న్యాయం చేయాలని విద్యార్థి తల్లిదండ్రులు కోరుతున్నారు. సమావేశంలో చదువుకుంటున్న విద్యార్థులు కలెక్టరు కార్యాలయం ఎదురుగా వచ్చి నిరసన వ్యక్తం చేయడం పలువిమర్శలకు దారితీసింది. చిన్నారి విద్యార్థులు చేసిన అక్రందనలతో కలెక్టరు కార్యాలయానికి వచ్చిన సభికులు అశ్చర్యం వ్యక్తం చేశారు.

## కుందూనదిలో అక్రమంగా మట్టి తవ్వకాలు....

-వైసీపీ నాయకుడి అండదండలతో..-అధికారుల ఆదేశాలు బేఖాతరు



**నంద్యాల, జులై 10, ప్రభాతవార్త:** జిల్లాలో ఎక్కడ పడితే అక్కడ మట్టి తవ్వకాలు అడ్డు అదుపులేకుండా పోతుంది. అధికారులు అదేశాలు జారీచేసినప్పటికి బుట్టదాఖలు అవుతున్నాయి. నంద్యాల జిల్లా చట్టుపక్కల ప్రాంతాల్లో మహానంది, బండిఆత్మకూరు, పాణ్యం, వెలుగోడు, సంతజూటూరు తదితర ప్రాంతాల్లో మట్టి తవ్వకాలు యదేచ్ఛగా జరుగుతున్నాయి. కుందూనదిలో అక్రమంగా ఓ వైసీపీ నాయకుడి అండదండలతో ప్రొక్కులైన్‌తో మట్టిని తవ్వి ట్రాక్టర్లతో తరలిస్తున్నప్పటికి ఏ అధికారి కూడ పట్టించుకున్న దాఖలాలు కనిపించడం లేదు. తొగర్చేడు గ్రామ పరిధిలోని కుందూనదిలో ఉన్న మట్టి తవ్వుతున్నారు. అధికారులు క్యూబిక్ మీటరుప్రకారం ప్రభుత్వానికి రాయల్టీ చెల్లించి ఎర్రమట్టి తొలుకోవాలని అదేశాలు జారీచేశారు. తెలుగుగంగ, ఎస్ఆర్‌బిసి, కెసికెనాల్, భూగర్భ గనులశాఖ ఇంజనీరింగ్ అధికారులు పలుమార్లు పలు ప్రకటనలుచేసినప్పటికి వాటిని అధికార పార్టీ నాయకులు పట్టించుకోకపోవడంలో వున్న మతలబు ఏమిటో అర్థం కాలేదు. కుందునది పరిసర ప్రాంతాల్లో వైసీపీ నాయకులు మట్టిని యదేచ్ఛగా తరలిస్తున్నప్పటికి ప్రజలు నిస్సాహాయులుగా వుండిపోవడం విశేషం. కుందూనది వర్షపునీరు అధికంగా వసే చుట్టుపక్కల గ్రామాలు కూడ మునిగిపోయే పరిస్థితి ఏర్పడుతుందని పేర్కొంటున్నారు. మట్టి మాఫియాను అరికట్టాలని నంద్యాల చట్టుపక్కల వందకు పైగా చెరువులు ఉన్నాయి ప్రస్తుతం ప్రభుత్వ రికార్డులో ఆ చెరువులన్ని మాయం అయ్యాయని అరోపణలు వినిపిస్తున్నాయి. అధికారులు మట్టిమాఫీయాను అరికట్టెందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## వైకాపా పాలనలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు..



**ఐరన్‌గల్(కోసిగి), జులై 10, ప్రభాతవార్త :** రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలో ఏర్పడిన వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో గడిచిన నాలుగున్నర ఏళ్ల కాలంలో ప్రతి ఇంటికీ పలు రకాల సంక్షేమ పథకాలు అందించడం జరిగిందని, సంక్షేమ పథకాలతో ఆర్థిక భరోసా కలిగిందని, దీంతో ప్రజలంతా జగన్ పాలనపై విశ్వాసంతో ఉన్నారని మంత్రాలయం ఎంఎల్ఎ బాలనాగిరెడ్డి అన్నారు.. సోమవారం కోసిగి మండలంలోని ఐరన్‌గల్ గ్రామంలో గ్రామ సర్పంచ్ రామాంజినేయులు, ఎంపీపీ లవకుశ ఈరన్న, మండల కన్వీనర్ బెట్టన్నగౌడ్, శ్రీనివాసరెడ్డిలతో కలసి ఎంఎల్ఎ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు.. ఈ మేరకు ఇంటింటికి వెళ్లి ప్రజలను కలిసి వారితో మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు మీకు సక్రమంగా అందుతున్నాయా లేదా, ఇంకేమైనా సమస్యలు ఉన్నాయా అంటూ విషయాలను అడిగి తెలుసుకున్నారు.. అనంతరం ఎంఎల్ఎ బాలనాగిరెడ్డి మాట్లాడుతూ అవినీతి రహిత సుపరిపాలన అందిస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల మనస్సుల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్నారని, వచ్చే ఎన్నికల్లో జగన్‌కు అండగా నిలిచి మళ్లీ రాష్ట్ర ముఖ్యమంత్రిగా చేసేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారన్నారు.. ఈ సందర్భంగా ఎంఎల్ఎ ప్రతి గడపకు వెళ్లి ఎలా ఉన్నారంటూ పలకరిస్తూ ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న పథకాల గురించి వివరిస్తూ వారికి కరపత్రాలు పంపిణి చేసారు.. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నాడిగేని నరసింహులు, మాణిక్యరాజు, నాడిగేని నాగరాజు, యువ నాయకులు జగదీష్‌స్వామి, వెలుగు ఏపియం సత్యమ్మ, ఇంజనీర్లు మల్లికార్జునరెడ్డి, హాజీ ఉస్మాన్, కాల్వ లక్ష్మయ్య, కెయి.నరసింహులు, దొడ్డినరసన్న, జంపాపురం బసిరెడ్డి, బుల్లినరసింహులు, తదితరులు పాల్గొన్నారు..

## మద్దికెరలో దొంగలు భీభత్సం

**మద్దికెర, జూన్ 10, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన మద్దికెరలో సాయినగర్ నందు ఆదివారం రాత్రి దొంగలు భీభత్సం సృష్టించారు. వివరాల్లోకి వెళితే బళ్లారి మల్లికార్జున స్వగృహం నందు బీరువాలో ఉన్నటువంటి ఐదు తులాల బంగారం, పది తులాల వెండి, రూ.20వేల నగదు దోచుకెళ్లగా పామన్న గృహంలో రూ.21,500లు దోచికెళ్లినట్లు భాదితులు తెలిపారు. ఈ మద్యకాలంలో సాయినగర్ నందు ఇలాంటి ఘటనలు చోటు చేసుకోవడం ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఈ కాలనీ ఊరికి చివరన ఉండడంతో సిసి కెమెరాలు ఏర్పాటు చేసి రక్షణ కల్పించాలని కాలనీవాసులు కోరుతున్నారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ మహమ్మద్ రిజ్వాన్ పరిసరాలను పరిశీలించి దర్యాప్తు చేస్తున్నారు.